




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 1 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 98

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుల షష్ఠి ఉ.10.07, చిత్త రా.12.17 వర్జ్యం ఉ.6.55 నుంచి 8.39 వరకు తిరిగి తె.6.18 నుంచి
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.21 నుంచి 11.07 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

# దేశ ఆర్థిక అభివృద్ధి భేష్



- మోడీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రశంసలు
- గరీబ్ హఠావో నినాదంపై ద్రౌపది ముర్ము కీలక వ్యాఖ్యలు
- భారత సంస్కృతి, సభ్యత ఎంతో చైతన్యవంతమైనవి
- రామమందిర నిర్మాణం సాకారం
- ఆత్మనిర్భరత, మేకిన్ ఇండియా మన బలాలు
- చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశం భారత్
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగం ఆద్యంతం ఆసక్తికరం

## కొత్త పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి మొదటి ప్రసంగం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా.. దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మోదీ సర్కారు సాధించిన విజయాలను గుర్తుచేశారు. సవాళ్లు, ఆటుపోట్లను అధిగమించి భారత్ ముందుకెళ్తోందని, అంతరిక్షంలోనూ అద్భుతంగా దూసుకుపోతోందని ముర్ము తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య మందిర అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. అలాగే, ఆర్టికల్ 370 రద్దును కూడా చారిత్రక నిర్ణయంగా చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. కొత్త భవనంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మొదటిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముర్ము.. కొత్త పార్లమెంట్‌లో ఇదే తన తొలి ప్రసంగం అని చెప్పారు. సభా కార్యకలాపాలు సజావు సాగేందుకు సహకరించాలని విపక్ష పార్టీలను రాష్ట్రపతి ముర్ము కోరారు. 21వ శతాబ్ధంలో నవ భారతం సరికొత్త సంప్రదాయాలను నిర్మించాలనే సంకల్పానికి ఈ భవనం ప్రతీకగా ఉంది.

వివరాలు-2లో

## రాహుల్ గాంధీ కారుపై రాళ్ల దాడి



6లో

- భారత్ జోడో న్యాయ యాత్రకు బ్రేక్!
- బెంగాల్, బీహార్ సరిహద్దులో కాన్వాయ్‌పై దాడి
- రాహుల్ యాత్రకు పదే పదే ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆరోపణ

## మళ్లీ పగ్గాలు చేపట్టాక పూర్తి స్థాయి బడ్జెట్




6లో

- ఎన్నికల సంవత్సరం కావడంతో మధ్యంతర బడ్జెట్ సమర్పణ
- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- తాత్కాలిక బడ్జెట్‌లో మహిళా రైతులకు ప్రాధాన్యం
- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు రెట్టింపు?

## కాళేశ్వరంపై కాగ్ కన్నెర్ర?

- గత సర్కారు డొల్లతనంపై నివేదికలో ప్రస్తావన!
- రాజకీయ ప్రకంపనలు సృష్టించనున్న అసెంబ్లీ సమావేశాలు
- కేసీఆర్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి ఆడిట్ అస్త్రం
- లోతుగా కొనసాగనున్న అధ్యయనం



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## డీఎస్సీకి ఏపీ కేబినెట్ ఆమోదం



2లో

- టెట్‌కు దరఖాస్తుల స్వీకరణ
- ఏపీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ
- ఐబీపీఎస్ పీవో మెయిన్స్ ఫలితాలు

## కొలువుల జాతర



3లో

- ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు
- నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి తీపికబురు
- యువత త్యాగాల పునాదులపై తెలంగాణ ఆవిర్భావం
- వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూడాలి
- ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లు కుళ్లుకున్నా, కడుపులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదని సీఎం స్పష్టీకరణ

## రాష్ట్రంలో ఊరూరా గూండా రాజ్

- వ్యవస్థలు లేవు...ప్రభుత్వం లేదు
- పోలీసు శాఖను చట్టబద్ధంగా నడపలేని డీజీపీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలి
- ప్రజల సొమ్ము జీతంగా తీసుకునే అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలి
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



2లో

రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు, క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసుల సహకారం అనేది పూర్తిగా గాడి తప్పిన పాలనకు నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. మార్టూరులో గూండాలతో, మారణా యుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీల పేరిట చేసిన అరాచకం వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనం అన్నారు.

## అంతా ఇంతే!




ఇలాగే వెళ్దామా సార్

## ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టం

- ప్రాధాన్యత ప్రాతిపదికన చర్యలు
- ట్రాఫిక్ సిబ్బంది కొరత ఉండవద్దు
- సరిపడా హోంగార్డులను నియమించండి
- పోలీస్ స్టేషన్లను పునర్వ్యవస్థీకరించండి
- సమీక్ష సమావేశంలో అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



3లో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని, మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్ ట్రాఫిక్ పై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలని ,వెంటనే ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలన్నారు.

## కుల గణన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా కులగణన చేస్తాం
- ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తాం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



వివరాలు-3లో

## నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం



- 12 గంటలకే అసెంబ్లీకి రాక
- ఎల్‌ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు
- 12.45 నిమిషాలకు స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణం

వివరాలు-3లో

## షర్మిలకు భద్రత తగ్గింపు... ఆందోళన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



● తెలంగాణలో షర్మిలకు 4 ప్లస్ 4 సెక్యూరిటీ ● ఇటీవల ఏపీ రాజకీయాల్లో ప్రవేశించిన షర్మిల ● షర్మిల భద్రత 1 ప్లస్ 1కు కుదింపు ● భద్రత పెంచాలని జనవరి 22న డీజీపీకి లేఖ రాసిన షర్మిల

ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ గా నియమితురాలైన వైఎస్ షర్మిలకు భద్రత తగ్గించారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో షర్మిలకు తెలంగాణ ప్రభుత్వం 4 ప్లస్ 4 సెక్యూరిటీ ఏర్పాటు చేసింది. అయితే, ఇప్పుడు ఆమె ఏపీ రాజకీయాల్లో ప్రవేశించగా, ఇక్కడి ప్రభుత్వం దాన్ని 1 ప్లస్ 1 కు తగ్గించింది. దాంతో షర్మిల తనకు భద్రత పెంచాలని కోరుతూ ఈ నెల 22న రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో షర్మిలకు భద్రత తగ్గించిన అంశాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ గ్రూప్ సభ్యుడు రఘువీరారెడ్డి, కాంగ్రెస్ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ సోషల్ మీడియా ద్వారా డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశాల కోసం షర్మిల రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారని, కొన్నిచోట్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయని రఘువీరా, సుంకర పద్మశ్రీ వివరించారు.

ఇలాంటి పరిస్థితుల్లో తక్కువ భద్రతతో షర్మిల పర్యటనలు చేయడం ఏమంత క్షేమకరం కాదని అభిప్రాయపడ్డారు. షర్మిల లేఖ రాసిన మేరకు ఆమెకు 4 ప్లస్ 4 సెక్యూరిటీతో పాటు, ఎస్కార్ట్ వాహనం కూడా ఏర్పాటు చేయాలని డీజీపికి విజ్ఞప్తి చేశారు.

# దేశ ఆర్థిక అభివృద్ధి భేష్

● కొత్త పార్లమెంట్ భవనంలో రాష్ట్రపతి మొదటి ప్రసంగం ● మోడీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రశంసలు ● గరీబ్ హటావో నినాదంపై ద్రౌపది ముర్ము కీలక వ్యాఖ్యలు ● భారత సంస్కృతి, సభ్యత ఎంతో చైతన్యవంతమైనవి ● రామమందిర నిర్మాణం సాకారం ● ఆత్మనిర్భరత, మేకిన్ ఇండియా మన బలాలు ● చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశం భారత్ ● పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగం ఆద్యంతం ఆసక్తికరం



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా.. దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మోదీ సర్కారు సాధించిన విజయాలను గుర్తుచేశారు. సవాళ్లు, ఆటుపోట్లను అధిగమించి భారత్ ముందుకెళ్తోందని, అంతరిక్షంలోనూ అద్భుతంగా దూసుకుపోతోందని ముర్ము తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అయోధ్య మందిర అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. అలాగే, ఆర్టికల్ 370 రద్దును కూడా చారిత్రక నిర్ణయంగా చెప్పారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. కొత్త భవనంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మొదటిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముర్ము.. కొత్త పార్లమెంట్‌లో ఇదే తన తొలి ప్రసంగం అని చెప్పారు. సభా కార్యకలాపాలు సజావు సాగేందుకు సహకరించాలని విపక్ష పార్టీలను రాష్ట్రపతి ముర్ము కోరారు. 21వ శతాబ్దంలో నవ భారతం సరికొత్త సంప్రదాయాలను నిర్మించాలనే సంకల్పానికి ఈ భవనం ప్రతీకగా ఉంది. ఈ నూతన పార్లమెంట్ భవనంలో విధివిధానాలపై అర్థవంతమైన చర్చలు జరుగుతాయని నేను విశ్వసిస్తున్నానని ఆమె అన్నారు. భారతీయ సంస్కృతి, సభ్యత ఎంతో చైతన్యవంతమైనవని, చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశం భారత్ అని రాష్ట్రపతి కొనియాడారు. ఆసియా క్రీడల్లో తొలిసారి వంద పతకాలను భారతీయ క్రీడాకారులు సాధించారని పేర్కొన్నారు. గతంలో గరీబ్ హఠావో నినాదాన్ని మాత్రమే విన్నామని, ఇప్పుడు ఆ దిశగా అడుగులు వేస్తున్నామని ముర్ము అన్నారు. శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.. భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరువుకొంటున్నాం.. తెలంగాణలో సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది.. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం గర్వకారణం.. గతేడాది మన దేశం ఎన్నో ఘనతలు సాధించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది.. ఆదిత్య ఎల్-1 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించుకున్నాం... ఆసియా క్రీడల్లో తొలిసారి భారత్ 107, పారా క్రీడల్లో 111 పతకాలు సాధించింది అని తెలిపారు.

కశ్మీర్‌లో ఆర్టికల్ 370ను ఎత్తివేయడం చారిత్రాత్మక నిర్ణయమని ముర్ము ప్రశంసించారు. పేదల కోసం 10 కోట్ల ఉజ్వల్ కనెక్షన్ల అందజేశాం.. తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించాం.. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా నారీశక్తి వందన్ అధినియమ్ బిల్లును ఆమోదింపజేసుకున్నాం.. గరీబీ హఠావో నినాదాన్ని వింటున్నాం.. కానీ, జీవితంలో తొలిసారి పేదరికాన్ని పెద్ద ఎత్తున పారదోలడం చూస్తున్నాం. గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా భారత్ ముందుకెళ్తోంది. అని మోదీ ప్రభుత్వాన్ని రాష్ట్రపతి అభినందించారు.

### రామమందిర నిర్మాణం సాకారం

శతాబ్దాలుగా కలలు కంటున్న అయోధ్యలో రామమందిర నిర్మాణం సాకారమైంది.. ఎన్నో ఆటంకాలను అధిగమించి ఆలయాన్ని ప్రారంభించాం.. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది.. కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చాం. ఏక్ భారత్- శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నాం.. రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయి.. ఉత్తర్ ప్రదేశ్, తమిళనాడులో రక్షణ కారిడార్‌లు ఏర్పాటుచేసుకున్నాం..... ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచింది. అని రాష్ట్రపతి పేర్కొన్నారు

## నేడే కేంద్ర మధ్యంతర బడ్జెట్

**ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్**

కేంద్ర మధ్యంతర బడ్జెట్ 2024-25ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంటుకు సమర్పించనున్నారు. ఉదయం 11 గంటలకు ఆమె మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ ఈసారి కూడా డిజిటల్ రూపంలోనే బడ్జెట్ కాపీని అందుబాటులోకి తీసుకురానుంది. నిర్మలా సీతారామన్ గురువారం ఉదయం 9 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయానికి చేరుకుని అక్కడి నుంచి అధికారులతో కలిసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లనున్నారు. ఉదయం 9.30 గంటలకు రాష్ట్రపతిని కలిసి బడ్జెట్ సమర్పణకు అనుమతి తీసుకుంటారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆ శాఖ సహాయ మంత్రి, ముఖ్య అధికారులు ఉదయం 10 గంటలకు పార్లమెంటుకు చేరుకుంటారు. బడ్జెట్ సమర్పణకు ముందు ఉదయం 10.30 గంటలకు పార్లమెంటు ఆవరణలో కేంద్ర కేబినెట్ భేటీ కానుంది. ఇక్కడే మధ్యంతర బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అనంతరం ఉదయం 11 గంటల నుంచి లోక్‌సభలో నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

## సభ సజావుగా నడిపించండి



ప్రతిపక్షాలు సభకు సహకరించాలని అధికార బీజేపీ కోరుతుంది. సభ సజావుగా జరిగేలా చూడాలని నిన్న జరిగిన అఖిలపక్ష సమావేశంలో రిక్వెస్ట్ చేసింది. అయినప్పటికీ విపక్ష సభ్యులు వినిపించుకునేలా లేరు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఇబ్బందులు, మణిపూర్‌లో హింస సభలో గురించి ప్రస్తావిస్తామని కాంగ్రెస్ నేత కే సురేష్ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి మధ్యంతర బడ్జెట్‌లో అయినా పశ్చిమ బెంగాల్‌కు నిధులు విడుదల చేయాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత సుదీప్ బందోపాధ్యాయ డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలివే

శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరువుకొంటున్నాం. తెలంగాణలో సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటు కానుంది. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం గర్వకారణం. గతేడాది మన దేశం ఎన్నో ఘనతలు సాధించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. ఆదిత్య ఎల్-1 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. జీ20 సమావేశాలను ఘనంగా నిర్వహించుకున్నాం. ఆసియా క్రీడల్లో తొలిసారి 107, పారా క్రీడల్లో 111 పతకాలను సాధించాం. తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించాం. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా నారీశక్తి వందన్ అధినియమ్ బిల్లును ఆమోదించుకున్నాం. మన చిన్నతనం నుంచీ గరీబీ హఠావో నినాదాన్ని వింటున్నాం. కానీ, జీవితంలో తొలిసారి పేదరికాన్ని పెద్ద ఎత్తున పారదోలడం చూస్తున్నాం. గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా దేశం ముందుకెళ్తోంది. శతాబ్దాలుగా కలలు కంటున్న రామమందిర నిర్మాణం సాకారమైంది. ఎన్నో ఆటంకాలను అధిగమించి ఆలయాన్ని ప్రారంభించాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చాం.

ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నాం. రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. యూపీ, తమిళనాడులో రక్షణ కారిడార్‌లు ఏర్పాటయ్యాయి. రక్షణ రంగ ఉత్పత్తులు భారత్‌లో తయారవడం గర్వకారణం. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచింది. ఆత్మనిర్భరత, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయి. ఇటీవల యావత్ ప్రపంచం కరోనా వంటి మహమ్మారిని, యుద్ధాలను చవిచూసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలపై భారం పడకుండా చూసుకున్నాం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచాం. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించాం. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి.. లాభాలను అందించడమే మా లక్ష్యం. కిసాన్ సమ్మాన్ ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నాం. ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయి. రూ.7లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు తీసుకొచ్చాం. ఆవాస్ యోజన పథకం ద్వారా సామాన్యులకు నీడ కల్పిస్తున్నాం. 4.10కోట్ల మందికి పక్కా ఇళ్లు నిర్మించాం.

# డీఎస్సీకి ఏపీ కేబినెట్ ఆమోదం

● టెట్‌కు దరఖాస్తుల స్వీకరణ ● ఏపీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ ● ఐబీపీఎస్ పీవో మెయిన్స్ ఫలితాలు ● స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అంగీకారం ● సౌర పవన విద్యుత్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సుమారు 6 వేల పోస్టులను డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేసేందుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అలాగే ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీని విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత టెట్ నిర్వహించి, ఆ తర్వాత డీఎస్సీ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో టెట్‌కు ఫిబ్రవరి ఒకటి నుంచి ఇన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తామని సర్కార్ పేర్కొంది. దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణరే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. ఆ తర్వాత 10-15 రోజులు అటు ఇటుగా డీఎస్సీకి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు డీఎస్సీలో 6 వేల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలు పంపగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి టెట్, డీఎస్సీకి ఈ రోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు. అనంతరం షెడ్యూల్ ప్రకటిస్తారు. తొలుత టెట్ నిర్వహించి, ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే సంగతి తెలిసిందే. టెట్, డీఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుంచి ప్రారంభమైంది. గత ఏడాది డిసెంబరు నెలాఖరున జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌లోని పోస్టులకు సంబంధించిన రోస్టర్ పాయింట్లు, ఇతర వివరాలను వెబ్‌సైట్‌లో పొందు పరిచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటనలో తెలిపింది. దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 20వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది. ప్రభుత్వ బ్యాంకు ప్రొబేషనరీ (ఐబీపీఎస్ పీవో) ఆఫీసర్, మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల మెయిన్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షకు హాజరైన రాసిన అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చు. కాగా దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 3,049 పీవో, ఎంటీ ఖాళీల భర్తీ చేయనున్న సంగతి తెలిసిందే. ప్రిలిమినరీలో అర్హత సాధించిన వారికి గత ఏడాది నవంబర్ 5న మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన, మెడికల్ ఎగ్జామ్ అనంతరం అభ్యర్థుల తుది ఎంపిక జాబితా విడుదలవుతుంది. సచివాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అంగీకరించింది. పాఠశాల విద్యాశాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి, బదిలీల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. అన్ని విశ్వవిద్యాలయాల్లోని బోధనేతర సిబ్బంది ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. డిస్కంలకు రూ.1500 కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం పొందిన సౌర పవన విద్యుత్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అటవీశాఖలో 689 పోస్టుల భర్తీ సహా ఏపీ పబ్లిక్ సర్వీసులు నియామక, నియంత్రణ చట్ట సవరణను ఆమోదించింది. న్యాయవాదుల సంక్షేమ చట్ట సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం ఏపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అంగీకారం తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## విద్యా విధానంలో మరో విప్లవాత్మక ఘట్టం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా విధానంలో మరో విప్లవాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్య అమలుకు శ్రీకారం చుట్టింది జగనన్న ప్రభుత్వం. ఈ క్రమంలో సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో ఎస్ సీ ఈ ఆర్ టీ, ఐబీ మధ్య ఒప్పందం కుదిరింది. తద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రైవేటు పాఠశాలల్లో శ్రీమంతుల పిల్లలు చదువుకునే ఇంటర్నేషనల్ బాకలారియెట్ (ఐబీ) సిలబస్ పేద పిల్లలకు చేరువ కానుంది. ఐబీ సిలబస్ అమలుపై బుధవారం సాయంత్రం ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ) అధికారులతో ఐబీ ప్రతినిధులు సీఎం జగన్ సమక్షంలో ఏపీ విద్యాశాఖతో ఒప్పందం చేసుకున్నారు. ఏపీ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఐబీ చీఫ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్(డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్) డాక్టర్ అంటోన్ బిగిన్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఇక ఈ కార్యక్రమానికి జెనీవా నుంచి వర్చువల్‌గా ఐబీ డైరెక్టర్ జనరల్ ఒల్లి పెక్కా హీనోనెన్ పాల్గొన్నారు. ఐబీని ప్రభుత్వ విద్యారంగంలో భాగస్వామ్యం చేయడం నాకు గొప్ప సంతృప్తి నిస్తోంది.

## సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన రావెల కిశోర్ బాబు

● వైసీపీ కండువా కప్పుకున్న మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు ● పార్టీ కోసం జగన్ ఏం చెబితే అది చేస్తానని వెల్లడి ● ఎప్పటికీ విధేయుడిగా ఉంటానని వ్యాఖ్యలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి :ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు నేడు వైసీపీలో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో సీఎం జగన్ సమక్షం లో రావెల్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. రావెలకు వైసీపీ కండువా కప్పిన సీఎం జగన్ ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావెల మాట్లాడుతూ, పార్టీ కోసం జగన్ ఏం చెబితే అది చేస్తానని అన్నారు. ఎప్పటికీ ఒక విధేయుడిగా ఉంటానని తెలిపారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుతున్నది సీఎం జగన్ మాత్రమేనని స్పష్టం చేశారు. పేదల ఖాతాల్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు జమ చేసి చరిత్ర సృష్టించడం జగన్ కే సాధ్యమైందని కొనియాడారు. జగన్ నిస్వార్థంగా పేదలకు చేస్తున్న సేవలను చూసే వైసీపీలో చేరానని రావెల పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో రావెల కుటుంబ సభ్యులు, ఎంపీ నందిగం సురేశ్ తదితరులు పాల్గొన్నారు. గతంలో ప్రభుత్వ ఉన్నతాధికారిగా పనిచేసిన రావెల్ కిశోర్ బాబు తొలుత టీడీపీలో చేరారు. 2104 ఎన్నికల్లో గుంటూరు జిల్లా ఎస్సీ రిజర్వ్ డ్ స్థానం ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 2018లో జనసేనలో చేరిన రావెల... ఆ మరుసటి ఏడాదే రాజీనామా చేశారు.

## దర్శిలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర



దర్శి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర బుధవారం ప్రకాశం జిల్లాలో కొనసాగింది. చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. దర్శికి చెందిన పరిశుద్ధరావు, సింగన్నపాలెంలో హనుమంతరావు కుటుంబాలతోపాటు తూర్పుగంగవరంలోని తేజ వృద్ధాశ్రమంలో ప్రసన్నలక్ష్మికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆమె పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## రాష్ట్రంలో ఊరూరా జగన్ రెడ్డి గూండా రాజ్

● వ్యవస్థలు లేవు...ప్రభుత్వం లేదు ● పోలీసు శాఖను చట్టబద్ధంగా నడపలేని డీజీపీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలి ● ప్రజల సొమ్ము జీతంగా తీసుకునే అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలి ● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు, క్రోసూరులో రౌడీ మూకల విధ్వంసానికి పోలీసుల సహకారం అనేది పూర్తిగా గాడి తప్పిన పాలనకు నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. మార్టూరులో గూండాలతో, మారణా యుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీల పేరిట చేసిన అరాచకం వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనం అన్నారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండా రాజ్‌కు ఉదాహరణగా నిలుస్తుంది అన్నారు. దీనిని ప్రశ్నించిన వారిపైనే కేసుల పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారుల సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కొడుకు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా పోలీసులు సహకరించడాన్ని చంద్రబాబు తప్పు పట్టారు. రాష్ట్ర పోలీసు శాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డీజీపీ ఎందుకని చంద్రబాబు ప్రశ్నించారు. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినప్పుడు డీజీపీ ఆ స్థాయి పోస్టులో కూర్చోవడానికి అనర్హులు అని అన్నారు. ఒకప్పుడు దేశం కీర్తించిన మన పోలీసు శాఖ కళ్ల ముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డీజీపీ తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు... వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అరాచకాలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు.



# కేసీఆర్ గారైనా అల్లుడిని పిలిచి గడ్డి పెట్టాలి: రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మేం ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంటే హరీశ్ రావు మా ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారు... కనీసం కేసీఆర్ గారు అయినా అల్లుడిని పిలిచి గడ్డి పెట్టాలి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాము ఉద్యోగాలు ఇస్తున్న సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఆశీర్వదించాలని... లేదంటే మీకు ప్రధాన ప్రతిపక్ష పాత్ర కూడా దండగ అని అనుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
అడ్డంకులు తొలగించుకుంటూ... ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే మీ అల్లుడు హరీశ్ రావు ప్రభుత్వంపై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని కేసీఆర్ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కనీసం మీరైనా పిలిచి మీ అల్లుడికి గడ్డి పెట్టాలన్నారు. పేద బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వడం ద్వారా వేలాది కుటుంబాలు నిలబడుతున్నాయన్నారు. ఉద్యోగాలు ఇస్తుంటే హరీశ్ రావు శాపనార్థాలు పెట్టడం చూస్తుంటే మీ వంకర బుద్ధి అర్థమవుతోందన్నారు.
ఆయన శాపనార్థాలకు ఉట్టి కూడా తెగదన్నారు. అవాకులు చెవాకులు పలకడం కాదని, ఒక్కసారి ఉద్యోగాలు వచ్చిన పేదోళ్ల బిడ్డల కళ్లలో ఆనందం చూడాలని అన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ కట్టుదిట్టం



● ప్రాధాన్యత ప్రాతిపదికన చర్యలు ● ట్రాఫిక్ సిబ్బంది కొరత ఉండవద్దు ● సరిపడా హెూంగార్డులను నియమించండి ● పోలీస్ స్టేషన్లను పునర్వ్యవస్థీకరించండి ● సమీక్ష సమావేశంలో అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని, మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్ ట్రాఫిక్ పై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలని ,వెంటనే ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలన్నారు.
ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్) లా అండ్ ఆర్డర్ పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కంట్రోల్ విధులకు వినియోగించుకోవాలనీ,
ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలనీ,సరిపడ సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్వ్యవస్థీకరించాలన్నారు.
సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై దృష్టి పెట్టాలి. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలు పరిశీలించాలి.
సిటీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడకుండా ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.
హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమీషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమీషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలి. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించాలి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..
సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని,అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అన్నారు.హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని,కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు.

# కేటీఆర్‌కు పరువు నష్టం నోటీసు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కొడుకు అని సంబోధిస్తూనే కాంగ్రెస్ పార్టీ నేత మాణిక్యం ఠాగూర్ షాక్ ఇచ్చారు. కొడుకుకు పరువు నష్టం నోటీసు పంపినట్టు మాణిక్యం ఠాగూర్ తెలిపారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్‌లో ఉల్లాసంగా గడువుతూ ఉండొచ్చు కానీ 7 రోజుల్లో నోటీసుపై స్పందించాలని మాణిక్యం ఠాగూర్ కోరారు. కేటీఆర్ 7 రోజుల్లో స్పందించకపోతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. జనవరి 28న సిరిసిల్లలో కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మాణిక్యం ఠాగూర్ నోటీసులు ఇచ్చారు.

# నేడు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం

● 12 గంటలకే అసెంబ్లీకి రాక ● ఎల్ఓపి కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు ● 12:45 నిమిషాలకు స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే సమయం ఆసన్నమైంది. నేడు ( గురువారం ) మధ్యాహ్నం 12:45 నిమిషాలకు స్పీకర్ ఛాంబర్ లో కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు 12గంటలకే అసెంబ్లీకి చేరుకోనున్న కేసీఆర్ నేరుగా అసెంబ్లీలోని ఎల్ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తారు.ఎల్ఓపి నేతగా భాద్యతలు స్వీకరించనున్నారు. గతేడాది నవంబర్‌లో ఎన్నికలు జరిగి, డిసెంబర్ లో ఫలితాలు వెలువడ్డాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం దక్కించుకోలేకపోయింది. కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేశారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు.
ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముక విరిగింది. వెంటనే ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు శస్త్రచికిత్స చేశారు. కొద్దిరోజులు ఆస్పత్రిలో చికిత్స పొంది ఆ తరువాత డిశ్చార్జ్ అయ్యారు. నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారనే దానిపై ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టత ఇచ్చారు.

# రాజకీయం రసవత్తరం



● పాలక పక్షం భారీ స్కెచ్ ● తెలంగాణ రాష్ట్రంలో ఇక అయోధ్య తరహా సందడి ● మేడారం సమ్మక్క జాతర నేపథ్యం ● బిజెపి ఎత్తులకు మేడారం సమ్మక్కతో చెక్ ● త్వరలోనే కార్యాచరణ ప్రారంభమయ్యే అవకాశం?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోణంలో స్పృశిస్తున్నాయి.
లోక్ సభ ఎన్నికలకు ముందు తెలంగాణ కాంగ్రెస్ హిందువులను ప్రసన్నం చేసుకునేందుకు భారీ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టే యోచనలో వున్నట్లు తెలుస్తోంది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని బిజెపి రాజకీయాల కోసం వాడుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల్లో లబ్ది కోసమే అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని చేస్తున్నారంటూ ఆలయ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ దూరంగా వుంది. అంతేకాదు దేశవ్యాప్తంగా అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కూడా బిజెపి రాజకీయాల్లో భాగమేనని అన్నారు. కానీ ఇప్పుడు అలాంటి ఆద్యాత్మిక కార్యక్రమాన్నే చేపట్టేందుకు తెలంగాణ కాంగ్రెస్ సిద్దమవుతోంది. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో పార్టీ ముఖ్య నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి గాంధీ భవన్ లో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల కోసం ఎలా సిద్దం కావాలి ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి అన్నదానిపై రేవంత్ చర్చించారు. ఎంపీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించి ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించారు.
ఈ సందర్భంగా అయోధ్య ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి గడపకు అక్షింతలు పంచిన విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేసారు. ఇలాగే త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు బంగారంగా భావించే బెల్లంతో పాటు అమ్మవారి పసుపు, కుంకుమలను పంపిణీ చేయాలని మంత్రి ప్రతిపాదించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా పంపిణీచేయడం ద్వారా హిందువులకు దగ్గర కావొచ్చన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచనగా అర్థమవుతోంది. సమ్మక్క-సారలమ్మల బెల్లం ప్రసాదాన్ని, పసువు కుంకుమను పంచే బాధ్యతను కాంగ్రెస్ శ్రేణులకే అప్పగించాలని సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డట్లు సమాచారం. ముఖ్యంగా లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, పార్టీ ఎమ్మెల్యేలు కేడర్ ను కలువుకుపోతూ పంపిణీ చేపట్టేలా చూడాలని సభ్యుల అభిప్రాయంగా తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని మంత్రులు సీతక్క, కొండా సురేఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఇదే ప్రతిపాదన నిజమైన పక్షంలో రాష్ట్రంలో మరోసారి రాజకీయ ప్రకంపనలు రానున్నాయి. అయోధ్యలోని రామాలయంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కోణంలో స్పందించడం జరిగింది. మరి అలాంటప్పుడు మేడారం జాతర రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వాడుకుంటే విమర్శలు పాలయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఆర్టీసీ సిబ్బందిపై దాడులను ఖండించిన సజ్జనార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. సురక్షితం – శుభప్రదం అనే మాటలు కేవలం రాతలకు పరిమితమవుతున్నాయి. ప్రయాణీకుల భద్రతే లక్ష్యంగా సేవలందిస్తోన్న ఆర్టీసీ సిబ్బందికే రక్షణ లేకుండా పోతోంది. డ్రైవర్లు, కండక్టర్లపై దాడులు నిత్యకృత్యంగా మారాయి. నానా బూతులు తిడుతూ, దుర్భాషలాడుతూ, కొడుతూ, తంతూ పలువురు దాడికి పాల్పడుతున్నారు. దీంతో తమ విధులు తాము సక్రమంగా నిర్వర్తించుకోలేకపోతున్నామని వాపోతున్నారు. వరసగా జరుగుతున్న ఘటనలే ఈ పరిస్థితికి నిదర్శనంగా మారాయి. ఈ దాడులపై ఉన్నతాధికారులు స్పందించి హెచ్చరిస్తున్నా మార్పు రాకపోవడం గమనార్హం. తాజాగా హయత్‌నగర్ డిపో-1కు చెందిన కండక్టర్‌పై మహిళా ప్రయాణికురాలు దాడి చేసింది. ఇద్దరు కండక్టర్లపై ఓ మహిళా ప్రయాణికురాలు నానా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. బస్సులో ఉన్న తోటి మహిళా ప్రయాణికులు ఎంత వారించినా సదరు మహిళ పట్టించుకోకుండా కండక్టర్ పై దాడికి పాల్పడింది. ఈఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీకి డ్రైవర్లు, కండక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లని, వారిపై దాడి చేయడం సరికాదని ఎండీ సజ్జనార్ అన్నారు. కొత్తగూడెం జిల్లాలో డ్రైవర్, కండక్టర్‌ను ప్యాసింజర్లు దూషించడం, ఆటో డ్రైవర్లు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

# బిజెపిలో చేరిన పారిశ్రామికవేత్తలు

కాషాయ కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, ఈటల



న్యూఢిల్లీ, బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో ఢిల్లీలో బుధవారం పలువురు మేధావులు, ప్రారిశ్రామిక వేత్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు.ప్రముఖ సంఘ సేవకులు ఖమ్మం జిల్లాకు చెందిన తాంద్ర వినోద్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన జపాన్ లో టయోటా పనిచేసిన సైంటిస్ట్, ఫార్మా కంపెనీలకు చెందిన పైడి ఎల్లారెడ్డి, వరంగల్ కి చెందిన వారు. ఢిల్లీ ఐఐటీ లో ఎంటెక్ విద్యనభ్యసించి అమెరికన్ ఎక్స్ప్రెస్ బ్యాంకులో కీలక స్థాయిలో గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు సమస్యలు తీర్చడానికి ఆర్బీఐ అపాయింట్ చేసి, 12 దేశాల్లో వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన గాండే సుధాకర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. పలువురికి కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌లు కాషాయ కండువా కప్పి బీజేపీలోకి స్వాగతం పలికారు.

# కుల గణన కాంగ్రెస్‌తోనే సాధ్యం

● కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా కులగణన చేస్తాం ● ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తాం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కుల జన గణన చేస్తామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అధికారంలోకి రాగానే బీసీ కుల గణాన చేస్తామని చెప్పడం జరిగింది. మొన్న ముఖ్యమంత్రి శాఖ పరంగా జరిగిన సమావేశం లో బీసీ కుల గణన పైన చర్చ జరిగిందని చెప్పారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. చేస్తున్నాం. వచ్చే శాసన సభ సమావేశాల్లో బీసీ కుల గణన చట్టభద్దం పై చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల పార్టీ. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల జన గణన జరుగుతుంది.. ఇందుకు నిదర్శనం తెలంగాణ లో బీసీ కుల జన గణన. ప్రొఫెసర్లు ,మేధావులు ,బీసీ సంఘాల సలహాలు సూచనలు స్వీకరిస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అవసరమైన నిధుల కేటాయింపు కూడా జరగబోతుందన్నారు. శాస్త్రీయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం లో మీకు బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే మీరు కూడా వచ్చి సలహాలు ఇవ్వవచ్చు. మా మేనిఫెస్టో అమలు కు సంబంధించి ముందుకు వెళ్తున్నాం.
మీరంతా సహకరించాలి. ఎవరు వచ్చిన బలహీన వర్గాల్లో వారి వాట ఉంటుంది.. స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ఉపయోగపడుతుంది. మెస్ చార్జీలు ఎక్కడ కూడా ఆగకుండా చూస్తున్నాం.. గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తాం. గత కొద్ది సంవత్సరాలుగా మెస్ చార్జీలు రాలేదు. సంక్షేమానికి సంబందించి వెల్ఫేర్ ఏడుకేషన్ కి సంబంధించి మేము సిద్ధంగా ఉన్నాం.టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులకి సంబంధించి భర్తీ చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బీసీ లకు 100 శాతం న్యాయం జరిగే విధంగా సలహాలు అడుగుతున్న. గతంలో బీసీ కమిషన్ గా చేసిన వారు..నేను కూడా పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు ఓబీసీ కమిటీ మెంబర్ గా ఉన్నా. కవిత నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. పది సంవత్సరాలు బీఆర్ఎస్ కి పూలే గుర్తుకు రాలేదా..? బీఆర్ఎస్ పార్టీ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ఇచ్చాక సామాజిక న్యాయం గురించి మాట్లాడాలి పూలే విగ్రహం పేరుతో కవిత రాజకీయం చేస్తోందన్నారు. కవిత లిక్కర్ కేసులో బిజీ లేనట్టుంది. అందుకే కొత్త నినాదం ఎత్తుకుంది. 10 సంవత్సరాలు జ్యోతిరావు పూలే విగ్రహం ఎందుకు పెట్టలేదు. రాజకీయం చేయాలనుకుంటే బయట చేయండి. శాసన సభ ఆవరణ లో శాసన సభ్యురాలు కాని వ్యక్తి రాజకీయాలు చేయడం తగదు. మీ పార్టీ అధ్యక్ష పదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి , ప్రతిపక్ష నేత పదవి బీసీ లకు ఇవ్వండి అప్పుడు మీకు చిత్తశుద్ధి ఉన్నట్టు అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.
దేశ సంపద ఎవరి చేతుల్లో ఉంది అనేది తేలాలిః మధు యాష్కీ,
దేశ సంపద ఎవరి చేతిలో ఉంది అనేది తేలాలి అని కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ అన్నారు. నితీష్ కూడా బీసీ కుల గణన కి వ్యతిరేకంగా కూటమి నుండి బయటకు వెళ్లారు. బీసీ కుల గణన కి బీజేపీ వ్యతిరేకం బీసీ వ్యతిరేకి బీజేపీ కి మద్దతు ఇస్తారో బీజేపీకి మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్ కి మద్దతు ఇస్తారా..? అనేది ప్రజలు నిర్ణయించాలి అని అన్నారు.
బీసీ ల వాటా కోసం ఎప్పుడూ పని చేస్తాంః మహేశ్ గౌడ్
బీసీ కుల జన గణన పై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం కవిత ఇప్పుడు నిద్ర లేసింది. 9 ఏండ్లు ఏం చేశారు. పూలే విగ్రహం ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు.

# కొలువుల జాతర

● ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ● నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి తీపికబురు ● యువత త్యాగాల పునాదులపై తెలంగాణ ఆవిర్భావం ● వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూడాలి ● ఫామ్ హౌస్‌లో ఉన్నోళ్లు కుళ్లుకున్నా, కడుపులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదని సీఎం స్పష్టీకరణ ● స్టాఫ్ నర్స్‌లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:వచ్చే ఏడాది లోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు . విద్యార్థులు, నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందం చూసి ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లు కుల్లుకున్నా, కడువులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల బలిదానాల మీదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 7,094 మంది స్టాఫ్ నర్సులకు నియామక పత్రాలను ఆయన బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ స్టాఫ్ నర్సుల నియామకం చాలా రోజులుగా పెండింగ్లో వుందన్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడంలో వారిదే కీలకపాత్ర అని,గడిచిన పదేళ్లలో రాష్ట్రంలోని యువత ఆకాంక్షలు నెరవేరలేదని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి కుటుంబ సభ్యుల గురించి మాత్రమే ఆలోచించిందని రేవంత్ దుయ్యబట్టారు. కుమార్తెను జనం ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, తెలంగాణ కోసం పోరాడిన యువతపై మాత్రం కేసులు పెట్టి వేధించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని, టీఎస్పీఎస్సీ ప్రక్షాళనలో భాగంగా కొత్త ఛైర్మన్ను నియమించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. వచ్చే ఏడాది లోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, పేదలకు ఉద్యోగాలు ఇచ్చి వారి కళ్లలో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే 15 వేల పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే మీకు ఉద్యోగాలు వచ్చాయని రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. మేం ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంటే,మా ప్రభుత్వంపై హరీష్ శాపనార్థాలు పెడుతున్నారని సీఎం ఫైర్ అయ్యారు. పిల్లి శాపనార్ధాలకు ఉట్టి తెగిపడదని, అవాకులు చెవాకులు పలకడం కాదు,ఒక్కసారి ఇక్కడున్న పేదోళ్ల బిడ్డల కళ్లలో ఆనందం చూడాలని ముఖ్యమంత్రి హితవు పలికారు. కేసీఆర్ గారు.. మీరైనా పిలిచి మీ అల్లుడికి గడ్డి పెట్టాలంటూ సీఎం చురకలంటించారు. విద్యార్థులు, నిరుద్యోగుల కళ్ళల్లో ఆనందం చూసి ఫామ్ హౌస్ లో ఉన్నోళ్లు కుల్లుకున్నా పరవాలేదని,కడువులో దుఃఖం పొంగుకొచ్చినా ఉద్యోగాల భర్తీ ఆగదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి త్వరలోనే కార్యాచరణ ప్రారంభిస్తామని తెలియజేశారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 75/EE/R&B/ABD/2023-24/1055 తేది: 31-01-2024
పని పేరు: ప్రెజెంట్ అసెంబ్లీ భవనం యొక్క గౌరవనీయ స్పీకర్ ప్రవేశద్వారం వద్ద ఉన్న ఫౌంటెన్‌ను పునరుద్ధరించడం మరియు తెలంగాణ రాష్ట్ర శాసనసభ హైదరాబాద్ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ చీఫ్ విప్ ఛాంబర్‌లో ఒక వాష్‌రూమ్ మరియు ఇతర సంబంధిత సివిల్ & శానిటరీ మరమ్మతు పనులను అందించడం, పనుల సంఖ్య-2. 2 పనులకు మొత్తం ఖరీదు రూ.4,32,665/- బిడ్ సమర్పణ తేదీ.31.01.2024 మ॥ 12:30 గం॥లకు మరియు బిడ్ సమర్పణ ముగింపు తేదీ.03.02.2024 మ॥ 12:30 గం॥లకు మరిన్ని వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా https://www.tender.telangana.gov.in// వద్ద చూడవచ్చును. ఫోన్ నెం. 94408 18113.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.2583-DP/CL/Advt/1/2023-24, Dt : 31-01-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం.02/EE-2(H)/GHMC/2023-24/Recall తేది: 31-01-2024
మొత్తం పనుల సంఖ్య: 2. పని పేరు: రిపేర్ & మెయింటెనెన్స్ వర్క్స్. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 22.40 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 01-02-2024 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియు సమయం: 08-02-2024 మ॥ 3.30 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 వారి కార్యాలయం, (హౌసింగ్), GHMC, 1వ అంతస్తు, మునిసిపల్ బిల్డింగ్, హరి హర కళాభవన్, సికింద్రాబాద్-500003. మరింత సమాచారం కొరకు వై. శంకర గణేష్, Dy.EE (H), GHMC,సెల్: 9701362882, ఇ-మెయిల్ ఐడి:eehr2.Jnnurm@gmail.com 906750. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender. telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2, (హౌసింగ్), GHMC
DIPR.RO.No.9905-PP/CL/Advt/1/2023-24 , Dt : 31-01-2024

సూర్య
హైదరాబాద్
గురువారం
1 ఫిబ్రవరి 2024

# సంపాదకీయం

editpage@suryaa.com



## సముద్ర తీరాన్ని కాపాడే సాహస వీరులు

ఇండియన్ కోస్ట్ గార్డ్ డే ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1 తేదీన దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మరియు జైసల్మేర్ నుండి ఇందిరా పాయింట్ వరకు దాదాపు 7516.7 కి.మీ.పొడవు కలిగిన విస్తారమైన తీర ప్రాంతం మన దేశం కలిగి ఉంది. ఈ తీరప్రాంత భద్రతకు ఇండియన్ కోస్ట్ గార్డ్ ( భారతీయ తీర రక్షక దళం ) బాధ్యత వహిస్తుంది. భారతదేశ తీర ప్రాంత సరిహద్దులు, ద్వీపాలను రక్షించడంలో మరియు భారతీయ మత్స్యకారులకు రక్షణ కల్పించడంలో భారతీయ తీర రక్షక దళం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద కోస్ట్ గార్డ్. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత నావికాదళం దేశ సముద్ర సరిహద్దుల భద్రతకు బాధ్యత వహించింది. 1960వ దశకంలో, సముద్రం ద్వారా జరిగే వస్తువుల అక్రమ రవాణా భారతదేశ దేశీయ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది.సముద్రాల మీదుగా సాగే స్మగ్లింగ్ ప్రబలంగా ఉంది మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు తెచ్చింది. కస్టమ్స్ మరియు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రస్తుత సముద్ర ఏజెన్సీలకు ఈ పెద్ద ఎత్తున స్మగ్లింగ్ కార్యకలాపాలను నియంత్రించే సామర్థ్యం లేదు మరియు ప్రాదేశిక జలాల్లో కూడా అక్రమ నాళాలను అడ్డగించే సామర్థ్యం లేదు. ఈ సమస్యను పరిష్కరించడానికి, నాగ్ చౌదరి కమిటీని 1970లో ఇండియన్ నేవీ మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో, భారతదేశం యొక్క విస్తారమైన తీరప్రాంతంలో గస్తీ నిర్వహించాల్సిన అవసరాన్ని కమిటీ గుర్తించింది, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను గుర్తించేందుకు ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది మరియు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో నిమగ్నమైన నౌకలను అడ్డుకునేందుకు సమర్థమైన మరియు సుసంపన్నమైన దళాన్ని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు మరియు సిబ్బంది సంఖ్య మరియు స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. ముంబయి (అప్పటి బొంబాయి) హైలో చమురును కనుగొనడం మరియు అధిక-విలువైన ఆఫ్‌షోర్ ఇన్‌స్టాలేషన్‌ల అభివృద్ధి, భారతదేశ పారిశ్రామిక మరియు ఆర్థిక ప్రయోజనాలలో అత్యంత కీలకమైన ఈ ప్రాంతంలో రక్షణ మరియు విపత్తు ప్రతిస్పందన కోసం చర్యలు కూడా అవసరమైనందువల్ల ప్రభుత్వం స్మగ్లింగ్ మరియు ఇతర చట్టవిరుద్ధమైన సముద్ర కార్యకలాపాలను ఎదుర్కోవడానికి ప్రస్తుతం ఉన్న యంత్రాంగంలోని లోపాలను పరిశీలించడానికి మరియు భారతదేశ సముద్రాన్ని రక్షించడానికి చర్యలను సూచించడానికి కె యఫ్ రుస్తమ్‌జీ అధ్యక్షతన సెప్టెంబర్ 1974లో ఒక కమిటీని నియమించింది. 1975లో ఈ కమిటీ తన నివేదికలో మన సముద్ర ప్రాంతాల సాధారణ పర్యవేక్షణ మరియు పోలీసింగ్ కోసం కోస్ట్ గార్డ్ తరహా సంస్థను ఏర్పాటు చేయాలని గట్టిగా సిఫార్సు చేసింది. 1977లో. భారత నావికా దళం నుండి బదిలీ చేయబడిన రెండు యుద్ధనౌకలు మరియు ఐదు పెట్రోలింగ్ బోట్‌లతో కూడిన కోస్ట్‌గార్డ్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధంగా ఇది భారత పార్లమెంటు యొక్క కోస్ట్ గార్డ్ చట్టం 1978 ద్వారా 1 ఫిబ్రవరి 1977న అధికారికంగా స్థాపించబడింది ఇది రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. భారత జలాలు మరియు ప్రత్యేక ఆర్థిక మండలిలో నిఘా కోసం కేవలం ఏడు నౌకల బలంతో ఇండియన్ కోస్ట్ గార్డ్‌ను 19 ఆగస్టు 1978న అప్పటి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ అధికారికంగా ప్రారంభించారు. మొదటి ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐ యన్ సి జి కుతార్ 1978లో భారత నావికాదళం నుండి ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు బదిలీ చేయబడింది. ప్రస్తుతం 158 నౌకలు, 78 విమానాలు మరియు 13,954 మంది సిబ్బంది ఉన్నారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ యొక్క నినాదం "మేము రక్షిస్తాము". మన దేశ సముద్ర సరిహద్దులను రక్షిస్తుంది మరియు సముద్ర మార్గాలలో జరిగే ఏవైనా అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రిస్తుంది. సముద్రంలో మత్స్యకారులను కాపాడుతుంది. అవసరమైనప్పుడు వారికి సహాయం చేస్తుంది. సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కూడా పనిచేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది కూడా శాస్త్రీయ సమాచారాన్ని సేకరిస్తారు.సముద్ర చట్టాలు మరియు నిబంధనలను అమలు చేస్తుంది, స్మగ్లింగ్, అక్రమ చేపలు పట్టడం మరియు ఇతర సముద్ర నేరాలను అరికడుతుంది. చమురు మరియు ఇతర ఖనిజాలతో సహా మన సముద్రం మరియు ఆఫ్ షోర్ సంపదను తీవ్రవాదం, పైరసీ మరియు అక్రమ చొరబాట్ల నుండి రక్షిస్తుంది. ఆపదలో ఉన్న నావికులకు సహాయం చేస్తుంది. సముద్రం, వేట, అక్రమ రవాణా మరియు మాదక ద్రవ్యాలకు సంబంధించి సముద్ర చట్టాలను అమలు చేస్తుంది. సముద్ర పర్యావరణం మరియు జీవావరణ శాస్త్రాన్ని సంరక్షించి అరుదైన జాతులను కాపాడుతుంది. శాస్త్రీయ డేటాను సేకరించి యుద్ధ సమయంలో నౌకాదళాన్ని బ్యాకప్ చేస్తుంది. స్మగ్లింగ్ వ్యతిరేక కార్యకలాపాలలో కస్టమ్స్ శాఖ మరియు ఇతర అధికారులకు సహాయం చేస్తుంది. ప్రారంభం నుండి నేటి వరకు సముద్రంలో సుమారు 11,561 మంది ప్రాణాలును కాపాడింది. సముద్రంలో స్మగ్లింగ్ నిరోధక మరియు మాదక ద్రవ్యాల నియంత్రణలో పాల్గొని 2023లో 478 కోట్లతో కలిపి 15343 కోట్ల రూపాయల విలువైన నిషిద్ధ వస్తువులను స్వాధీనం చేసుకుంది.

# ఏపీ రాష్ట్ర భవిష్యత్తు - దిగులు, బెంగ తప్ప ఏమున్నది?

- శాసనసభ్యులతో సర్కారు ఆడుతున్న వికృత రాజకీయ క్రీడ
- 50 నియోజకవర్గాలలో సిట్టింగులను మార్చివేసిన వైనం
- 175 స్థానాలకు 175 పూర్తిగా గెలవడమే రాజకీయ క్రతువు లక్ష్యం నెరవేరేనా?
- సిఎం దర్శన భాగ్యం ఎమ్మెల్యేలకు మంత్రులకు లభించక పోవడం దుర్లభం
- తనని అడగడానికి, ప్రశ్నించడానికి ఎవరికీ హక్కులేదంటున్న ఏపీ సిఎం






సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపి శాసనమండలి-
అమరావతి

ఒక మాసానికి పైగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సోకాల్డ్ అధిష్టానం ఆ పార్టీకి చెందిన కొందరు మంత్రులు, శాసనసభ్యులతో ఆడుతున్న వికృత రాజకీయ క్రీడ రాజకీయ పరిశీలకులతోపాటు జన సామాన్యానికి సైతం వెగటు కలిగిస్తోంది. సాక్షాత్తూ రాష్ట్ర క్యాబినెట్లో ఉన్న ఒకరిద్దరికి ఈసారి టిక్కెట్టు లభించదని చెప్పేశారు. మరో ఇద్దరు, ముగ్గురు మంత్రులను వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియో జకవర్గాలను కాదని రాబోయే ఎన్నికలలో పోటీ చేయడానికి వేరే నియోజకవర్గాలకు పొమ్మంటున్నారు. ఇప్పటి వరకు (ఇది రాస్తున్న సమయానికి) మరో 50 నియోజకవర్గాలలో సిట్టింగులను మార్చివేయడమో లేదా కొందరికి టిక్కెట్టు నిరాకరించడమో చేశారు. 9 లోక్సభ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారిదీ అదే పరిస్థితి. అక్కడకు కొత్త ముఖాల్ని తెచ్చారు. దీనికి ప్రాతిపదిక ఏమిటంటే, ఆయా నియోజకవర్గాలలో సదరు మంత్రులకు ఎదురుగాలి వీస్తోందట. సిట్టింగ్ ఎమ్మెల్యేలంటే నియోజకవర్గాల ప్రజలకు మొహం మొత్తిందట. ఈ పచ్చి నిజాలన్నీ పార్టీ అంతర్గతంగా చేయించిన సర్వేల్లో తేలడంతో.. మరోమాట లేకుండా వైఎస్సార్సీపీ అధిష్టానం తాము అనుకొన్నది అనుకున్నట్లు చేసేస్తోంది. ఏకపక్షంగా పచ్చి నియంతృత్వంతో చేస్తున్న ఈ రాజకీయ క్రతువు లక్ష్యం రాష్ట్రంలోని 175 స్థానాలకు 175 పూర్తిగా గెలవడమేనట! అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇస్తున్న పసలేని వివరణ ఇది.

ఆశ్చర్యం ఏమిటంటే.. ఫోన్కాల్ అందుకొని తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి పార్టీ పెద్దల్ని కలిసేవరకు సదరు అధికార పార్టీ ఎమ్మెల్యేకు తెలియదు తనను ఏ నియోజకవర్గానికి పంపుతారోనన్న సమాచారం. స్వయంగా ఓ మంత్రి తన నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినట్లు సర్వేలో తేలినపుడు, దానిని వాస్తవం అని అంగీకరించి, అక్కడ నుంచి తప్పించినపుడు.. ఇక ఆ మంత్రి తన పదవిలో ఇంకా కొనసాగడానికి ఏమి నైతిక హక్కు ఉంటుంది? ఎన్నికలు జరిగే వరకు ట్రాన్స్ఫర్లు పొందిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. ఇప్పుడు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు గుడ్బై చెప్పినట్లే. నూతనంగా నియమితులైన సమన్వయ కర్తలే.. ఈ 3 నెలలు అక్కడ ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేముంది? దీనిని బోగస్ ప్రజాస్వామ్యం అనడం కంటే మరొక సరైన నిర్వచనం ఉన్నదా?బిలి

సాధారణంగా, ఐదేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేకు అక్కడి పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో అంతోఇంతో అనుబంధం ఏర్పడి ఉంటుంది. మెజార్టీ ప్రజలకు అసంతృప్తి ఉంటే ఉండవచ్చుగానీ.. ఆ ఎమ్మెల్యేలకు పలకరించే స్థాయిలో కొన్ని వందల మంది అనుచరులైనా ఉంటారు. కానీ, గెలిచే అవకాశాలు లేవనే కారణంతో ఉన్నచోట టిక్కెట్టు నిరాకరించి ఆ ఎమ్మెల్యేను వేరేచోటకు పంపిస్తే.. అక్క డి ప్రజలు అతణ్ణి నెత్తిమీద పెట్టుకొంటారా? ఒక చోట తిరస్కరణకు గురయిన వారికి మరొక చోట గౌరవాభిమానాలు దక్కుతాయా? ఇందులో ఏమి లాజిక్కు ఉన్నదో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే చెప్పాలి. అయితే, ఆయన దర్శన భాగ్యం ఎమ్మెల్యేలకు కాదుకదా.. మంత్రులకే లభించడం దుర్లభం. వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావన ఏమంటే.. ఇది తన పార్టీ కనుక తన ఇష్టానుసారం ఎడాపెడా నిర్ణయాలు తీసుకోవచ్చు. అడగడానికి, ప్రశ్నించడానికి ఎవరికీ హక్కులేదు. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ముఖ్యమని, రాజకీయ పార్టీకి సైతం కొన్ని విధివిధానాలు, రాజ్యాంగ సూత్రాలు పాటించవలసి ఉంటుందన్న స్పృహ దురదృష్టవశాత్తు ఆయనలో ఉన్నట్టు కనపడదు. అందుకే.. ఒక దశలో పార్టీకి తనే శాశ్వత అధ్యక్షుడిగా నియమించుకొనే దుస్సాహసానికి ప్రయత్నించి చివరకు భంగపడ్డారు. భారతదేశ చరిత్రలోనే ఏ పార్టీ అధినేత కూడా అటువంటి హాస్యాస్పద ప్రతిపాదన చేసినట్టు కనపడదు.

దాదాపు ఐదేళ్ల క్రితం.. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి మాట్లాడుతూ.. 6 నెలల్లోనే బెస్ట్ సీఎం అనిపించుకొంటా, 30 ఏళ్లు ఈ రాష్ట్రానికి నేనే సీఎంగా ఉంటా.అని చెప్పడం చాలామందికి గుర్తుండే ఉంటుంది. కానీ, తొలి 6 నెలలేకాదు.. ఈ ఐదేళ్లల్లో ఉత్తమ ముఖ్యమంత్రి అని అన్పించుకొన్న ఉదంతం కాగడా పెట్టి వెతికినా ఒక్కటీ కన్పించదు. ఉత్తమ నాయకుడు పార్టీలోని అన్ని స్థాయిలలో నాయకత్వాన్ని ప్రోత్సహించగలగాలి. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని ఉండాలి. కానీ, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తన పార్టీకి చెందిన చాలామంది ఎమ్మెల్యేలను గుర్తుపట్టలేరని పార్టీలో చెప్పుకొంటారు. ఇక.. పార్టీలోని ద్వితీయశ్రేణి నాయకుల్ని ఆయనేమి గుర్తుపట్టగలరు?

ఇక, ప్రజల విషయానికొస్తే.. అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే ప్రజలదారి ప్రజలది.. ప్రభుత్వం దారి ప్రభుత్వానిది అన్న చందంగా ఉంది. ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం అనేది లేనేలేదు. ఈ ఐదేళ్లల్లో.. మీడియా ద్వారా ప్రజలతో తన భావాలను, ఆలోచనల్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంచుకొన్న సందర్భమే లేదు. ప్రజల తరపున ప్రశ్నలు అడిగే మీడియాను ఎదుర్కోవడం ఆయనకు ఇష్టం లేదు. దారుణం ఏమంటే, ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై మంత్రులు కూడా మాట్లాడరు. పిడుక్కి, బియ్యానికి ఒకటే మంత్రం అన్న చందంగా.. అంగన్వాడీల సమ్మె, ప్రభుత్వోద్యోగుల డిమాండ్లు, ప్రతిపక్ష పార్టీ నేతలపై చేసే విమర్శలు.. ఇలా ప్రతి అంశంలో ప్రభుత్వ సలహాదారు మాత్రమే మీడియా ముందుకొస్తున్నారు. ఒకరిద్దరు మంత్రులైతే.. అసలు తాము నిర్వహిస్తున్న శాఖలేమిటో కూడా మర్చి పోయినట్లు వ్యవహరిస్తున్నారు. కీలకమైన నీటిపారుదల శాఖను నిర్వహించే మంత్రిగారైతే.. రోజూ ప్రధాన ప్రతిపక్షనేతపై విమర్శలు చేయడం మినహా.. నీటి ప్రాజెక్టుల పురోగతి, అంతర్రాష్ట్ర జల వివాదాలలో రాష్ట్రం హక్కులు పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను పొరపాటుగా కూడా ప్రస్తావించరు. మరో కీలక రంగమైన ఆర్థికశాఖలో ఏం జరుగుతున్నదో ఎవరికీ అంతుబట్టదు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా, వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పులు మొత్తం ఎంత? వాటిని ఏయే రంగాలలో ఖర్చు చేశారు? బడ్జెట్లో జరిపిన కేటాయింపుల ప్రకారం నిధులు ఖర్చు అవుతున్నాయా? లేదా? అనే వివరాలను తొక్కిపెట్టి పారదర్శకతకు పాతర వేసేశారు. ఆ గణాంకాలను తెలుసుకోవడానికి సమాచార చట్టాన్ని ఆశ్రయించినా అందేది అరకొర సమాచారమే. సిఏజీ బయటపెట్టేవరకు ఆర్థికరంగం అవకతవకలు తెలుసుకొనే అవకాశం ఎవరికీ లేదు. పైగా, ప్రతిపక్షాలు తెస్తున్న అప్పులపై అనవసర రాద్ధాంతం చేస్తోందంటూ అప్పుడప్పుడు ఆర్థికశాఖలో పనిచేసే అవుట్ సోర్సింగ్ అధికారులతో ప్రెస్మీట్లు పెట్టిస్తున్నారే తప్ప, ప్రజలకు జవాబుదారీ వహించే రాజ్యాంగ బాధ్యత ఉన్న ఆర్థిక మంత్రి స్పందించరు. అలాగే, ఉద్యోగ ఉపాధి రంగాలలో ఈ ఐదేళ్లల్లో ఎన్ని ఉద్యోగాల్ని కల్పించగలిగారో చెప్పరు. కేవలం గ్రామవాలంటీర్ల నియామకాల్నే నేటికీ తమ ఉద్యోగాల సృష్టిగా చాటుకొంటున్నారు. ఇక, రాష్ట్రంలో పరిశ్రమల రంగం అంటూ ఒకటి ఉన్నదా అనే అనుమానం అందరికీ కలగకమానదు. అంటే, పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీస ప్రయత్నాలు కూడా చేయకపోవడం, దావోస్లో జరిగే ప్రపంచ ఆర్థికవేదికలో రాష్ట్రానికి గల అవకాశాలను చెప్పుకోవడానికి కూడా వెళ్లకపోవడాన్ని క్షంతవ్యం కాని నేరంగానే పరిగణించాలి. ఒకవైపు దేశంలోని అన్ని రాష్ట్రాలు రాష్ట్రాభివృద్ధి కోసం పెట్టుబడుల ఆకర్షణలో ఉరుకులు పరుగులు పెడుతుంటే, ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రం ఈ విషయంలో చతికిల పడిపోయింది.

అదేవిధంగా, అయినదానికి కానిదానికి కేంద్ర ప్రభుత్వంముందు సాగిలపడటమే తప్ప, రాష్ట్రానికి దక్కవలసిన నిధులు, ప్రాజెక్టులు, ముఖ్యంగా 'పునర్వ్యవస్థీకరణ బిల్లు-2014' ప్రకారం అందించవలసిన ఏ ఒక్క ప్రయోజనంపై కేంద్రాన్ని గట్టిగా నిలదీసిన సందర్భం లేదు. సమాఖ్య స్ఫూర్తితో, స్వయంప్రతిపత్తితో వ్యవహరించాల్సిన రాష్ట్రం.. కేంద్రానికి సబార్డినేట్గా మారిపోయింది.

రాష్ట్రానికి రాజధాని లేనేలేదు. ఏ రంగంలో కూడా పెట్టుబడులు రావడం లేదు. పోలవరంతోసహా సాగునీటి ప్రాజెక్టులన్నీ నిద్రలోకి జారుకొన్నాయి. క్లుప్తంగా చెప్పాలంటే రాష్ట్రాన్ని జడత్వం ఆవరించింది. అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిస్తేజంగా, నిర్వికారంగా, శిలాసదృశంగా మారిపోయింది. ఒక్క అవినీతిలోనే క్రిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అత్యంత చురుకుగా వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులను గమనించినపుడు ఎవరికైనా రాష్ట్ర భవిష్యత్తు పట్ల దిగులు, బెంగ కలగకమానవు. ఈ నేపథ్యంలోనే మహాత్మాగాంధీ చెప్పిన మాటల్ని గుర్తుకు తెచ్చుకోవాలి. "నిరాశగా అనిపించినపుడు నేను చరిత్రలోకి తొంగి చూస్తాను. నియంతలు కాలగర్భంలో కలిసిపోయిన ఉదంతాలు కనిపించి, నాలో ఆశ చిగురిస్తుంది. ఈ చీకటి శాశ్వతం కాదని తెలుస్తుంది" ఈ ఆశతోనే రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు.

# రాజ్యసభ ఎన్నికలలో సీన్ రిపీట్‌కి సిద్ధపడుతున్న టిడిపి

- పోటీకి అభ్యర్థిని సిద్ధం చేస్తున్న తెలుగుదేశం
- బలం లేకున్నా గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్న ఆ పార్టీ నేతలు
- వైసిపి అసంతృప్త ఎమ్మెల్యేల ఓట్లు తమకేనన్న ధీమాలో టిడిపి
- ఎమ్మెల్సీ ఎన్నికల షాక్‌తో జాగ్రత్త పడుతున్న వైసీపీ
- ఇప్పటికే ముగ్గురు అభ్యర్థుల్ని ప్రకటించిన వైఎస్ఆర్‌సీపీ

బి.వెంకట రమణ
94407 40015

జమిలీ ఎన్నికలకు ముందు రాజ్యసభ ఎన్నికలు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు కొత్త టెన్షన్ పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీకి సమస్యగా మారింది. క్లియర్ మెజార్టీ ఉన్నా ఎమ్మెల్యేలను నిలుపుకునే పరిస్థితి లేకపోవడంతో ఎక్కువగా టెన్షన్ పడుతున్నారు. అన్ని సీట్లను దక్కించుకోవడానికి వైఎస్ఆర్ సీపీ , తగినంత సంఖ్యాబలం లేకపోయినా ఒక సీటు కైవసం చేసుకోవడానికి తెలుగుదేశం ప్లాన్లు రెడీ చేసుకుంటున్నాయి. రాజ్యసభ ఎన్ని కల బరిలో తాము కూడా ఉన్నామంటోంది తెలుగుదేశం పార్టీ. సరిపడా ఎమ్మెల్యేలు లేకపోయినా అనూహ్యంగా ఏదైనా జరిగే అవకాశం ఉందంటున్నారు ఆ పార్టీ నేతలు. ప్రధానంగా వైసీపీ అసంతృప్త ఎమ్మెల్యేలపై ఆశలు పెట్టుకున్న టీడీపీ తమకు 50 మంది ఎమ్మెల్యేల మద్దతుందని చెబుతోంది. రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష నేతలు ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. రాష్ట్రం నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్ పదవీకాలం ముగియనుంది.ఈ మూడు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ నేపథ్యంలోనే ఏ పార్టీకి ఎంత మంది ఎమ్మెల్యేల బలం ఉన్నది? ఏ పార్టీ ఎన్ని రాజ్యసభ సీట్లను గెలుచుకోగలుగుతుందనే చర్చ జరుగుతున్నది. బలాబలాల కంటే కూడా రెబల్ ఎమ్మెల్యేల ఫ్యాక్టర్ కీలకంగా మారింది.

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. గతంలో జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలో నిలిచిన పంచుమర్తి అనురాధ గెలిచారు. వైసీపీ ఎమ్మెల్యేల్లో కొందరు టీడీపీకి అనుకూలంగా ఓటెయ్యడంతో నాడు అధికార పార్టీ షాకైంది. పరిణామ క్రమంలో వైసీపీ ఎమ్మెల్యేల్లో ఆనం రామ నారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలో మరోసారి ఇలాంటి పరిస్థితి రాకుండా వైసీపీ జాగ్రత్త పడుతోంది.

నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ చేశారు. దీంతో టీడీపీ ఓట్లు బ్యాలెన్స్ అయ్యాయి. ఆ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. కానీ ఇప్పుడు టీడీపీకి అవసరమైన బలం లేదు. అయితే వైసీపీలో సీఎం జగన్ టిక్కెట్ల కసరత్తు చేస్తూండటం పెద్ద ఎత్తున ఎమ్మెల్యేల్ని మారుస్తూండటంతో అనేక మంది టీడీపీ వైపు చూస్తున్నారు. వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా వైసీపీ జాగ్రత్త పడుతోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 151 సీట్లు, టీడీపీ 23 సీట్లను గెలుచుకుంది. జనసేన నుంచి గెలిచిన రాపాక వరప్రసాద్ వైసీపీ వైపు నిలబడ్డారు. దీంతో వైసీపీ బలం 152కు పెరిగింది. అయితే, ఆ తర్వాత రాజకీయ పరిణామాల్లో నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి మద్దతు ఇచ్చారు. వైసీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు టీడీపీకి మద్దతుగా నిలిచారు. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. వైసీపీకి చెందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే రాజీనామా




చేశారు.రాజ్యసభకు ఎన్నికల విధానం ప్రకారం, ఓటు వేసే అర్హతున్నవారి మొత్తం ఎమ్మెల్యేల సంఖ్యను, ఎన్నికలు జరుగుతున్న రాజ్యసభ స్థానాలతో విభజించి ఒక ఓటు అదనంగా చేర్చితే వచ్చే ఓట్లు (175/(3+1)=44)ఈ ఎన్నికల్లో గెలవడానికి అవసరం. అంటే.. మొత్తం 175 ఎమ్మెల్యేలు మూడు రాజ్యసభ సీట్ల కోసం ఓటింగ్ చేయాలంటే.. ఎంపీగా గెలవాలంటే 44 ఓట్లు పొందాలి. మూడేళ్ల క్రితం గంటా చేసిన రాజీనామాను ఆమోదించారు. దీంతో టీడీపీ శిబిరానికి ఓ ఓటు తగ్గిపోయినట్లయింది. టీడీపీ నుంచి వైసీపీకి వచ్చిన నలుగురు ఎమ్మెల్యేలు, వైసీపీ నుంచి టీడీపీకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలతో పాటు జనసేన నుంచి వైసీపీకి వచ్చిన రాపాక వరప్రసాద్‌పై అనర్హత వేటుకు సంబంధించి వైసీపీ అగ్రనాయకత్వం ప్రయత్నిస్తోంది. ఎంఎల్‌సిల అనర్హత పిటిషన్లపై రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం విచారణ ప్రక్రియను నిర్వహించారు. ఈ విచారణ ప్రక్రియ జరుగుతుండగానే రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదలచేసింది. మరోవైపు వైసీపీ రెబల్స్ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

(మిగతా రేపటి సంచికలో)

# తెలంగాణ విద్యా శాఖలో వింతలు, విడ్డూరాలు, విచిత్రాలు

- ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు మోక్షం లభించేనా ?
- విశ్వ విద్యాలయాలల్లో కాంట్రాక్టు ఆచార్యుల రెగ్యులర్ ఎప్పటికో?
- తెలంగాణ తెలుగు అకాడమీ నిర్వీర్యం అయిన పట్టని ప్రభుత్వం
- ఎయిడెడ్ వ్యవస్థ అస్తవ్యస్తం గా మారిన వైనం
- విద్యాశాఖను ప్రక్షాళన చేయటం తక్షణ అవసరం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

(నిన్నటి తరువాయి)

విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించగానే ఎన్నో సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు ఆచార్యుల మాదిరిగానే చేస్తున్నామని తమకే పర్మినెంట్ చేయాలని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపన్యాసకులను పర్మినెంట్ ఉపన్యాసకులుగా నియమించారు.అదే మాదిరిగానే విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు ఆచార్యులను పర్మినెంట్ చేస్తారని ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భాషోపాధ్యాయులకు ఉన్నతీకరణ హోదా కోసం మాత్రమే

తెలంగాణ రాష్ట్రంలోని భాషోపాధ్యాయులు ఉద్యోగం లో చేరినప్పటి నుండి ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటున్నారు.పదవతరగతి వరకు బోధన చేస్తూ వాల్యుయేషన్ లోను, స్పెషల్ క్లాస్ లను తీసుకొని స్కూల్ అసిస్టెంట్ లకు సమానంగా ఒక్కోసారి వారికంటే ఎక్కువనే కష్టపడు తున్నారు.భాషోపాధ్యాయులుగా ఉద్యోగం లో చేరి 25,26 సంవత్సరాలవుతున్న సందర్భంగా వేతనాల గ్రేడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు దాదాపు సమానంగా ఉంది.హోదా కోసం మాత్రమే భాషోపాధ్యాయులకు ఉన్నతీకరణ కోసం ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నారు.2017 డిసెంబర్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని భాషోపాధ్యాయులు గత 25,26 సంవత్సరాలుగా పదోన్నతులు, ఉన్నతీకరణ లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరగా భాషోపాధ్యాయులకు ఉన్నతీకరణ చేస్తామని మనదేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రపంచదేశాల తెలుగు ప్రతినిధుల ముందు హామీ ఇచ్చి ఆరు సంవత్సరాలు గడిచినా ఏడు సంవత్సరాలు కావస్తున్న భాషోపాధ్యాయుల ఉన్నతీకరణ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

ఉపాధ్యాయులను సమస్యల సుడిగుండంలో చిక్కుకొనేలా చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి 33 జిల్లాలను తగ్గించి వేస్తామని 317 ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు చాలా ఆనందంగా ఉన్నారు.త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ లతో, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో, ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమావేశం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి వీలైనంత త్వరగా భాషోపాధ్యాయులకు ఉన్నతీకరణ చేస్తారని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఎదురు చూస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని తెలుగు అకాడమీ తెలుగు రాష్ట్రాలైన ఎంతో మంది పోటీ పరీక్షలు రాసే వారికి, పరిశోధన చేసేవారికి ఉపయోగపడేది గా ఉండేది.ఇంటర్మీడియట్, డిగ్రీ పాఠ్యపుస్తకాలు ముద్రించి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పంపేవారు.తెలుగు అకాడమీ లో జరిగిన అవినీతి కుంభకోణం బయటికి రావడం పెద్ద సంచలనం సృష్టించింది.గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ తెలుగు అకాడమీ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది.ప్రస్తుతం తెలుగు అకాడమీ నిర్వీర్యం అయ్యింది.నూతన ప్రభుత్వం తెలంగాణ తెలుగు అకాడమీని వినూత్నంగా మారుస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఎయిడెడ్ వ్యవస్థలో పాఠశాల, ఇంటర్, డిగ్రీ,పి.జీ. కళాశాలలు అనేకం ఉండేవి. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో అన్ని డిపార్ట్మెంట్ ల మాదిరిగా ఓరియంటల్ విభాగం ఉంది.అనేక సంవత్సరాలుగా ఎయిడెడ్ పాఠశాలల్లో గాని, మిగతా విద్యా సంస్థల్లో నియామకాలు లేకపోవడం వల్ల వేయి, పన్నెండు వందల మంది విద్యార్థులు



వస్తుంది.ఎయిడెడ్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు పదవీ విరమణ చేస్తున్నారు.కాని కొత్త ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదు.కొన్ని పాఠశాలలను రేషనలైజేషన్ పేరిట కలిపి వేశారు.కొంతమంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద వేరే విద్యా సంస్థలకు కేటాయించారు.ఎయిడెడ్ విద్యా సంస్థలలో తెలుగు, హిందీ, ఉర్దూ మిగతా దేశీయ భాషలు ఉండేవి.ఓరియంటల్ విద్యా సంస్థలలో చదివిన వారు అనేక మంది ఉపాధ్యాయులుగా (భాషోపాధ్యాయులుగా ) పత్రిక సంపాదకులుగా,ఉ

రాణిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మండలానికి వీలైతే ప్రతి గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో ఎయిడెడ్ విద్యా సంస్థలకు పూర్వ వైభవం వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని అనేక గురుకుల (రెసిడెన్షియల్) పాఠశాలలు ఏర్పాటు చేసారు.స్వంత భవనాలు ఏర్పాటు చేయలేదు.ప్రయివేట్ బిల్డింగ్ లలో ఉండడం వల్ల ఎప్పుడు మూతబడతాయో తెలియని అయోమయ పరిస్థితి ఉండేది.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలకు నూతన భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందంతో, ఉత్సాహంతో ఉన్నారు. టెట్ అర్హత ఉన్న వారిని మాత్రమే ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు విషయం లో అడ్డంకి గా ఉన్న టెట్ పరీక్ష ను పదవీ విరమణ కు మూడు, నాలుగు నెలలు, సంవత్సరం మాత్రమే ఉన్న వారు ఏ విధంగా టెట్ పరీక్ష ఏ విధంగా ఉత్తీర్ణులవుతారనే విషయం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి చిక్కు ముడులను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## భారీ లాభాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా.. ఈ సాయంత్రం అమెరికా ఫెడ్ నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో అధిక వెయిటేజీ కలిగిన హెచ్డీఎఫ్సీ, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. భారీ లాభాల్లో ముగిశాయి.
సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల (క్రితం ముగింపు 71,139.90) వద్ద నష్టాల్లో మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లోకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 70,846.04-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.04గా ఉంది. సెన్సెక్స్లో ఎల్అండ్టీ, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 2055 డాలర్ల స్థాయిలో కొనసాగుతోంది.



### ఫిబ్రవరి 22 నుంచి బెంగుళూరులో
## ఇండియావుడ్ 2024

హైదరాబాద్ : బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఉడ్ వర్కింగ్, ఫర్నిచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియావుడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియా వుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50 పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది. ఇండియా వుడ్ 2024 అనేది ఈవెంట్ చరిత్రలో అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. ఇది నిపుణులు, ఆలోచనా నాయకుల నేతృాఎత్వంలోని సెమినార్లు, వరా ప్ల, ప్యానెల్ చర్చల సమగ్ర లైనప్పు కలిగి ఉంది. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్లు, హార్డ్వేర్, కాంపోనెంట్లు, పరిశ్రమ సేవలు కలవు.

### మెర్సిడెస్-బెంజ్ విడుదల చేసిన
## కొత్త కాన్సెప్ట్ ఈక్యూజి




ఐకానిక్ జితో సహా మొత్తం ఉత్పత్తి శ్రేణిని విద్యుదీకరించడానికి స్పష్టమైన నిబద్ధతను ముఖ్యమైనదిగా చేస్తూ ఫ్యూచరిస్టిక్ 'కాన్సెప్ట్ ఈక్యూజి'ని ఆవిష్కరించింది మేము మా సమగ్ర ఎస్యువి పోర్ట్ఫోలియోలో రెండు విలాసవంతమైన కార్లను విడుదల చేసాము. కొత్త జిఎల్ఏ అనేది ఎస్యువి కుటుంబానికి ఒక మెట్టు మరియు మెరుగైన డ్రైవర్ సౌలభ్యం మరియు భద్రతతో పాటు క్లాస్ లీడింగ్, శక్తివంతమైన ఇంజన్లను అందిస్తుంది. కొత్త ఏఎంజి జీఎల్ఈ(ఏఎంజి ) 53 కూపే మరింత సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు పనితీరును మెరుగుపరుస్తుంది, ఇది 0-100 సమయాన్ని కేవలం 5 సెకన్లకు తగ్గిస్తుంది. ఫలితం పనితీరు మరియు లగ్జరీ యొక్క ఖచ్చితమైన సమ్మేళనం. ప్రత్యేకమైన వాటి కోసం ఇష్టపడే కస్టమర్ల కోసం, వారు ఇప్పుడు 7,000కు పైగా ప్రత్యేకమైన పెయింట్, ట్రిమ్ మరియు ఆప్షన్ల నుండి ఎంచుకోవచ్చు మరియు వారి స్వంత ఏఎంజి జీఎల్ఈ 53 కూపేని రూపొందించవచ్చు.
మా ఎస్యువి అమ్మకాల విజయం 2023లో మా మొత్తం అమ్మకాలలో 55%కి అభివృాఎద్ధి చెందింది. ఈ కొత్త మోడల్లు మా ఎస్యువి పోర్ట్ఫోలియో యొక్క అభిరుచిని మరింత అభివృాఎద్ధి చేస్తాయి అని మెర్సిడెస్-బెంజ్ ఇండియా జిఎల్ఏ మేనేజింగ్ దర్శకుడు సియిఒ సంతోష్ అయ్యర్ అన్నారు.

## శివ్ నాడార్ యూనివర్సిటీలో ఓపెన్ అడ్మిషన్లు



చెన్నై : శివ్ నాదర్ యూనివర్సిటీ, చెన్నై అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమానికి 2024-25 సంవత్సరానికి ప్రవేశాలను తెరిచింది. చెరబోయే అభ్యర్థులందరికీ చేరిక మరియు సౌకర్యాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం శివ్ నాదర్ యూనివర్శిటీ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎస్ ఎన్ యు సి ఈ ఈ) 2024ని కలిగి ఉంది. ఈ కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ పరిక్ష ప్రపంచమంతటా అందుబాటులో ఉంటుంది. అది విధ్యార్థులకి పరిక్ష కోసం వారికి నచ్చిన స్థానిక కేంద్రాన్ని ఎంచుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది. అతర్జాతీయ విధ్యార్థులను ఆకట్టుకోవడానికి యూనివర్సిటీ దుబాయి లో ఒక పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. శివ నాడార్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, వాణిజ్యం మరియు ఆర్థిక శాస్త్రాలను కలిగి ఉన్న ఆరు ప్రత్యేక అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాలను అందిస్తుంది. అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమాలు: గ్రేడ్ 12వ తరగతి బోర్డు పరీక్షలను పూర్తి చేసిన లేదా హాజరైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ప్రవేశ పరీక్ష (ఎస్ ఎన్ యు సి ఈ ఈ) తర్వాత ఇంటర్వ్యూ ఆధారంగా ప్రవేశం ఉంటుంది మరియు బోర్డ్ ఎగ్జామినేషన్లో కనీసం 75% మార్కులను పొందవలసి ఉంటుంది. పరిక్ష లో రెండు ముఖ్యమైన విభాగాలు ఉంటాయి

## కరూర్ వైశ్యా బ్యాంక్కు మరో 3 శాఖలు



కరూర్ వైశ్యా బ్యాంక్జు తమిళనాడులో రెండు మరియు ఆంధ్రప్రదేశ్లో ఒకటి మూడు నూతన శాఖలను ప్రారంభించింది దీంతో బ్యాంక్ యొక్క మొత్తం బ్రాంచ్ నెట్వర్క్ 834కి పెరి గింది. వీటిలో 1. ఆత్మకూర్, నంద్యాల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ (832వ శాఖ). దీనిని ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్, పి. శ్రీనివాస రావు, , ప్రారంభించారు. 2. ఉసిలంపట్టి , మధురై జిల్లా, తమిళనాడు (833వ శాఖ) . దీనిని ఉసిలంపట్టి మున్సిపల్ కమీషనర్, జె. గాంధీ ప్రారంభించారు 3.మాథూర్, చెన్నై, తమిళనాడు (834వ శాఖ). దీనిని ఎవర్విన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, చెన్నై సీనియర్ ప్రిన్సిపాల్, డాక్టర్ బి. పురుషోత్తమన్, ప్రారంభించారు

## రూ. 2425 కోట్లు పెట్టుబడితో అపర్ణ కన్స్ట్రక్షన్స్ రెండు కొత్త ప్రాజెక్టులు

హైదరాబాద్ : దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్, అపర్ణ న్యూలాండ్స్ మరియు అపర్ణ సరోవర్ టవర్స్లో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ ప్రాజెక్టను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది, దీనితో రూ. 2425 కోట్లు. తెల్లాపూర్ మరియు నల్లగండ్లలో అత్యంత డిమాండ్ ఉన్న ప్రాంతాలలో ఉన్న ఈ ప్రాజెక్టు ఏకంగా 2500 కంటే ఎక్కువ అపార్ట్మెంట్లను కలిగి ఉన్నాయి, ఇవి దాదాపు 1475 చదరపు అడుగుల నుండి 3700 చదరపు అడుగుల వరకు వ్యక్తిగత యూనిట్ పరిమాణాలను అందిస్తాయి. దక్షిణ భారతదేశంలో అభివృాఎద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లో అగ్రగామిగా ఉంది. 14+ ఎకరాల విస్తీర్ణంలో, అపర్ణ న్యూలాండ్స్ ఔటర్ రింగ్ రోడ్కు అద్భుతమైన కనెక్టివిటీతో తెల్లాపూర్ వద్ద వ్యూహాత్మకంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఎనిమిది ఎత్తన టవర్లను కలిగి ఉంది, ఒక్కొక్కటి 42 అంతస్తులు, మొత్తం 1976 యూనిట్లు. ఇది 2.5 బిహెచ్కే మరియు 3 బిహెచ్కే అపార్ట్మెంట్ల ఎంపికను అందిస్తుంది, 2.5 బిహెచ్కే యూనిట్లకు 1475 చదరపు అడుగుల నుండి 3 బిహెచ్కే యూనిట్లకు 1991 చదరపు అడుగుల వరకు పరిమాణాలు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ లో ఉద్యానవనాలు, వివిధ రకాల వినోద కార్యకలాపాలను అందించే ఆధునిక క్లబ్హౌస్ మరియు ఇతర విలక్షణమైన సౌకర్యాలతో పాటు ఉష్ణోగ్రత-నియంత్రిత స్విమ్మింగ్ పూల్ ఉన్నాయి. అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ భారతదేశంలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో ఒకటిగా ఉద్భవించింది మరియు రెసిడెన్షియల్ మరియు రియల్ ఎస్టేట్ రంగాలలో ఒకటి. వాణిజ్య విభాగాలు ఇటీవలి కాలంలో గణనీయమైన వృాఎద్ధిని సాధించాయి. రియల్ ఎస్టేట్కు పెరుగుతున్న డిమాండ్ను దృాఎష్టిలో ఉంచుకుని, ఈ సంవత్సరం రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీల నుండి కమర్షియల్ మరియు రిటైల్కు మా విస్తరణ కోసం మేము ఎదురుచూస్తున్నాము. అపర్ణ కన్స్ట్రక్షన్స్ రియల్ ఎస్టేట్ బిల్డర్ల జాబితాలో అగ్రగామిగా ఉంది అన్నారు.

## సిట్రోయెన్ సరికొత్త సి3 ఆటోమేటిక్ ఎయిర్క్రాస్ ప్రారంభం




చెన్నై - ప్రఖ్యాత ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ అయిన సిట్రోయెన్, సి3 ఎయిర్క్రాస్ ఆటోమేటిక్ రూ 12,84,800 (ఎక్స్-షోరూమ్) యొక్క ఉత్తేజకరమైన ప్రారంభ ధర వద్ద ఆవిష్కరించింది, ఇది అత్యంత బడ్జెట్-స్నేహపూర్వక ఆటోమేటిక్ మిడ్-సైజ్గా నిలిచింది.
, స్టెల్లాంటిస్లో ఎండి సీఈఓ ఆదిత్య జైరాజ్ మాట్లాడుతూ సిట్రోయెన్ అభివృాఎద్ధి చెందుతున్న వారిని కలవడానికి కట్టుబడి ఉంది భారతీయుల డిమాండ్లు ఆవిష్కరణ, పనితీరు, విలువ మరియు అసమానతలను ఏకీకృాఎతం చేయడం ద్వారా వినియోగదారులు సౌలభ్యం లోకి మా వాహనాలు . కొత్త 3 ఎయిర్క్రాస్ ప్రారంభం ఆటోమేటిక్ అనేది మన జీవితంలో కీలకమైన క్షణం ఇండియా వెంచర్ , మా - క్యాబ్లో మొదటి ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ వేదిక ఇది తెస్తుంది ఆధునిక లక్షణాలు , ఆకట్టుకునే పనితీరు మరియు పోటీ ధర . సి3 ఎయిర్క్రాస్ అని మాకు నమ్మకం ఉంది ఆటోమేటిక్ రెడీ వినియోగదారులకు విజ్ఞప్తి ఎవరు అసాధారణమైన వాటి కోసం చూస్తున్నారు డ్రైవింగ్ అనుభవం పాటు తో బహుముఖ ప్రజ్ఞ మరియు సౌలభ్యం . అని అన్నారు.
సి3 ఎయిర్క్రాస్ ఎస్యువి యొక్క ముఖ్యాంశం ఏమిటంటే, 5-సీట్ల కాన్ఫిగరేషన్తో ఆఫర్లో బహుముఖ ప్రజ్ఞ మరియు గదిని అందించడం, ఇది ఉత్తమ-తరగతి రెండవ-వరుస మోకాలి గదులలో ఒకదాన్ని అందిస్తుంది. 5+2 సీట్ వెర్షన్ యొక్క మాడ్యులారిటీ 511 లీటర్ల లగేజీ వాల్యూమ్ను అనుమతిస్తుంది. ప్రతిస్పందించే మరియు సమర్థవంతమైన సిట్రోయెన్ టర్బో ఇంజిన్తో ఆధారితమైన ట్రాఫిక్ పరిస్థితులు మరియు విభిన్న రహదారి ఉపరితలాల కోసం ట్యూన్ చేయబడిన స్టీరింగ్ మరియు సస్పెన్షన్ ద్వారా చక్రం వెనుక చురుకుదనం హామీ ఇవ్వబడుతుంది. విలక్షణమైన డిజైన్ను విస్తృాఎత శ్రేణి అలంకరణ లేదా ఫంక్షనల్ ఉపకరణాలు మరియు డ్యూయల్-టోన్ రూఫ్ రంగులతో అనుకూలీకరించవచ్చు.

## ఫ్యాషన్ ప్రియులకు బిగ్ స్ప్రింగ్ సేల్స్ షురూ



హైదరాబాద్: ఫ్యాషన్ ప్రియులకు శుభవార్తనం దిస్తూ 'బిగ్ స్ప్రింగ్' సేల్స్ తో ముందుకొస్తోంది ప్రముఖ ఫ్యాషన్ స్టోర్ సంస్థ ఫాబ్ ఇండియా. దేశంలోని తమ 350కి పైగా ఉన్న స్టోర్ లతో పాటు ఆన్ లైన్ వేదికగా ఈ బిగ్ సింగ్ సీజన్ ను నడపను న్నట్లు ప్రకటన చేసింది. జనవరి 9, 2024 నుంచి తమ ఫాబ్ స్టోర్ సంబంధించిన ఫాబ్ ఇండియా యాప్ ద్వారా లేదా ఫాబ్ ఇండియా డాట్ కామ్ వెబ్ సైట్ ద్వారా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపింది.
బిగ్ స్ప్రింగ్లో భాగంగా వినియోగదారులకు కావాల్సిన అన్ని ఫ్యాషన్ దుస్తువులను, పలు రకాల వస్తువులను, విభిన్న కళాకృాఎతులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఫ్యాబ్ ఇండియా పేర్కొంది. వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు వేళ్లే వారికి అనుగుణంగా పలు ఫ్యాషన్ దుస్తులను తయారు చేసినట్లు తెలిపింది. సంప్రదాయం, సొగసుల కలయికకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా బిగ్ సింగ్ నిలవనుందని ఫాబ్ ఇండియా స్పష్టం చేసింది. బిగ్ స్ప్రింగ్ గురించి ఫ్యాబ్ ఇండియా రిటైల్ అధ్యక్షుడు అజయ్ కపూర్ మాట్లాడారు. గృాఎహ అలంకరణకు సంబంధించిన విషయంలో ఈ బిగ్ సింగ్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. ఇంటివద్ద ఉండేవారికి, ఆఫీస్లకు వెళ్లేవారికి అనుగుణంగా కాటన్, ఫైన్ లెనిన్ దుస్తులను సాంప్రదాయ డిజైన్ లలో రూపొందించాము. వివాహాది శుభకార్యాలకు, పండుగల కోసం ధరించే దుస్తులను సరికొత్తగా రూపొందించి అందుబాటులోకి తెచ్చాం. మంచి ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఫ్యాబ్ ఇండియా యాజమాన్యం ఆశిస్తోంది. అని అజయ్ కపూర్ పేర్కొన్నారు.

## ఎల్అండ్టి తృతీయ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు



లార్సెన్ టూబ్రో డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికంలో ఛ 55,128 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయాలను సాధించింది, ప్రాజెక్టు మరియు తయారీ పోర్ట్ఫోలియోలో బలమైన ఆర్డర్ బుక్కు అమలు చేయడంలో ర్యాంప్ అప్ సహాయంతో 19% వార్షిక వృాఎద్ధిని నమోదు చేసింది. త్రైమాసికంలో ఛ 24,300 కోట్ల అంతర్జాతీయ ఆదాయాలు మొత్తం ఆదాయంలో 44%గా ఉన్నాయి. తొమ్మిది సంవత్సరాలలో అంతర్జాతీయ ఆదాయాలతో ఛ 154,034 కోట్లు 23% వార్షిక వృాఎద్ధిని నమోదు చేశాయి
నెలలకు ఛ 65,220 కోట్లు మొత్తంలో 42%. కంపెనీ డిసెంబర్ 31, 2023తో ముగిసిన త్రైమాసికంలో, పన్ను తర్వాత ఏకీకృాఎత లాభాన్ని ఛ 2,947 కోట్లుగా నివేదించింది, అంతకుముందు సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోలిస్తే 15% వృాఎద్ధిని నమోదు చేసింది. ఇంకా, మునుపటి సంవత్సరం సంబంధిత త్రైమాసికం యొక్క పునరావృాఎత లాభంతో పోల్చినప్పుడు, పన్ను తర్వాత లాభం 20% ఆకట్టుకునే వృాఎద్ధిని నమోదు చేసింది. అదేవిధంగా, డిసెంబర్ 31, 2023తో ముగిసిన తొమ్మిది నెలలకు, పన్ను తర్వాత ఏకీకృాఎత లాభం ఛ 8,663 కోట్లు, 34% -- ఆధారంగా వృాఎద్ధిని నమోదు చేసింది.
ఫలితాలపై చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ. అస్థిర ప్రపంచ వాతావరణం మరియు తత్ఫలితంగా సరఫరా గొలుసు పరిమితుల నుండి ఎదురుగాలులు ఉన్నప్పటికీ, మేము బలమైన పనితీరులో మరో త్రైమాసికంలో నమోదు చేసుకున్నాము. మా తొమ్మిది నెలల ఆర్డర్ ఇన్ఫ్లో 2023 ఆర్థిక ఏడాదిలో స్థాయిని దాటింది. ఇది మా విస్తృాఎత సామర్థ్య స్పెక్ట్రమ్, వైవిధ్యభరితమైన ఉనికి, ఆర్థిక బలం మరియు ముఖ్యంగా మా కస్టమర్లు మాపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు.

## ముంబై వేదికగా నోవాలిస్టింగ్ వేడుక

### నోవా అగ్రిటెక్ ఎండి ఏటుకూరి కిరణ్ కుమార్




బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ వేదికగా నోవా అగ్రిటెక్ లిస్టింగ్ వేడుక బుధవారం కన్నుల పండుగగా సాగింది. షేర్ హోల్డర్స్ , డైరెక్టర్స్ ,ముదుపరుల సమక్షంలో జరిగిన ఈ వేడుక తొలి స్టాక్ మార్కెట్ అగ్రిటెక్ లాభాల పంట పండించింది. 2007లో హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన నోవా అగ్రి టెక్ అన్నదాతల శ్రేయస్సు కోసం అనేక పరిశోధనలు జరిపి నాణ్యమైన ఉత్పత్తులను అందించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించి రైతులకు అభ్యున్నతికి విశేష సేవలు అందించింది. రైతన్నలకు నాణ్యమైన ఉత్పత్తుల అందించి బాసటగా నిలిచింది. అన్నదాతల నమ్మకం విశ్వాసం విశ్వసనీయతే పెట్టుబడిగా అభిమానాన్ని చూరగొంది. రైతన్నలకు విశేష సేవలు అందించి కార్పొరేట్ కంపెనీలకు దీటుగా అగ్రస్థానంలో నిలిచింది. వ్యాపారమే కాకుండా తమవంతు కర్తవ్యంగా భూమి పుత్రులకు వాతావరణానికి అనుగుణంగా సూచనలు సలహాలు అందిస్తూ అన్నదాతలకు అండగా నిలిచింది. సంస్థ అందించిన విశేష సేవలు నాణ్యమైన ఉత్పత్తులతో మార్కెట్లో అగ్ర భాగాన నిలిచింది. దీంతో కంపెనీలలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో ముదుపరులు ఆసక్తి చూపారు. అన్నదాతల అభిమానంతో నోవా అగ్రిటెక్ కీర్తి ప్రతిష్టలు అందుకుంది.

### లిస్టింగ్ తొలి రోజు....లాభాల పంట

లిస్టింగ్ అయిన తొలిరోజే ముదుపరులకు నోవా అగ్రిటెక్ లాభాల పంట పండించింది. నోవా అగ్రిటెక్ షేర్ ధర తొలి బుదవారం లో ఇష్యూ ధర రూ41కి 34 శాతం ప్రీమియంతో రూ.55 వద్ద లిస్టింగ్గా ఉంది. అదే సమయంలో, లో, నోవా అగ్రిటెక్ షేర్ ధర ఇష్యూ ధర కంటే 36.6 శాతం పెరిగి ఒక్కొక్కటి రూ.56 వద్ద లిస్ట్ చేయబడింది. ఇది లో ధరతో పోలిస్తే 43.4 శాతం పెరిగి దాని ఇంట్రా-డే గరిష్టమైన రూ. 58.79కి పెరిగింది.

### అన్నదాతల నమ్మకమే మా విజయం...

అన్నదాతల నమ్మకమే సంస్థ విజయానికి చిహ్నమని నోవా అగ్రిటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏటుకూరి కిరణ్ కుమార్ అన్నారు. నోవా అగ్రిటెక్పై నమ్మకం విశ్వాసంతో పెట్టుబడులు పెట్టిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మా విజన్ , నూతన ఆవిష్కరణలు,పెట్టుబడుదారులు నమ్మకంతోనే ఐపీఓలోకి ప్రవేశించామన్నారు. అంకితభావంతో వ్యవసాయ ఉత్పత్తులను రూపొందించి కంపెనీ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తామన్నారు. కంపెనీ ఉన్నతికి కృాఎషి చేసిన రైతన్నలకు బిజినెస్ పార్ట్నర్స్ కు డీలర్స్ కు ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలిపారు.

## అసాధారణ వృద్ధిలో జెఎస్డబ్ల్యూ పెయింట్స్

భారతదేశపు ప్రముఖ పర్యావరణ అనుకూల పెయింట్స్ కంపెనీ మరియు యుఎస్ 23 బిలియన్ల జెఎస్డబ్ల్యూ గ్రూప్లో భాగమైన జెఎస్డబ్ల్యూపెయింట్స్, 5 సంవత్సరాల క్రితం కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి వ్యాపారంలో పరిశ్రమ వృాఎద్ధి కంటే 5 రెట్లు అధిక వృాఎద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2022లో రూ. 1,000 కోట్లు దాటిన తర్వాత, జెఎస్డబ్ల్యూపెయింట్స్ ఇప్పుడు 15 నెలల్లో రూ. 2,000 కోట్లు రన్-రేట్ను తాకింది. రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్తో ఆర్థిక సంవత్సరం 2024ని ముగించడానికి కంపెనీ సరైన దిశలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9 నెలల్లోపే రూ. 1,500 కోట్ల మార్కును అధిగమించి, మరింత తక్కువ వ్యవధిలో తన తదుపరి రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని సాధించగలమన్న విశ్వాసంతో కంపెనీ ఉంది.
ఈ మైలురాళ్లు జెఎస్డబ్ల్యూ పెయింట్స్ను ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉంచుతాయి మరియు దేశంలోని 6వ అతిపెద్ద పెయింట్స్ ప్లేయర్గా ఉన్న ప్రస్తుత స్థానం నుండి రాబోయే కొన్ని సంవత్సరాలలో అతిపెద్ద 4 ప్లేయర్లలో ఒకటిగా మారడానికి కంపెనీని చక్కగా సిద్ధం చేస్తాయి. జెఎస్డబ్ల్యూపెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పార్త్ జిందాల్ తమ వ్యాపార వృాఎద్ధిపై వ్యాఖ్యానిస్తూ, శక్తివంతమైన రీతిలో సంపూర్ణ నీటి ఆధారిత పెయింట్స్ పోర్ట్ఫోలియోను నిర్మించడానికి మా మార్గదర్శక ప్రయత్నాలు, భారతీయ వినియోగదారుల వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలకనుగుణంగా ఉత్పత్తులను అందించడానికి మమ్మల్ని అత్యున్నత స్థానంలో నిలిపాయి. జెఎస్డబ్ల్యూ గ్రూప్ యొక్క మొట్టమొదటి, నిజమైన వినియోగదారు-ఫేసింగ్ వ్యాపారానికి దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించడం మాకు ఆనందంగా ఉంది. మేము మార్కెట్లోకి ప్రవేశించినప్పటి నుండి రూ. 2,000 కోట్ల ఆదాయాన్ని త్వరగా దాటగలిగేలా ఇది చేసింది. జెఎస్డబ్ల్యూపెయింట్స్ను భవిష్యత్తులో అగ్రగామి పెయింట్స్ కంపెనీగా నిర్మించాలనే మా లక్ష్యం కు మేము కట్టుబడి ఉన్నాము, అని అన్నారు.

## రియల్మీ 12 ప్రో సిరీస్ విడుదల



న్యూఢిల్లీ - స్మార్ట్ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్మీ , ప్రీమియం నంబర్ సిరీస్కి సరికొత్త జోడింపుగా రియల్మీ 12 ప్రో సిరీస్ 5ని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటిం చింది. రియల్మీ 12 ప్రో సిరీస్ 5జి రెండు అద్భుతమైన స్మార్ట్ఫోన్లను పరిచయం చేసింది: రియల్మీ 12 ప్రో + 5జి మరియు రియల్మీ 12 ప్రో 5జి. రెండు కొత్త చేర్పులు నెక్స్ట్-జెన్ ఇమేజింగ్ స్మార్ట్ఫోన్లుగా ఉంచబడ్డాయి, ఇది రియల్మీ యొక్క పునరుద్ధరించిన 'మేక్ ఇట్ రియల్' బ్రాండ్ స్పిరిట్తో సమలేఖనం చేయబడిన ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది మరియు యువ వినియోగదారులతో ప్రతిధ్వనించే రిఫ్రెష్ బ్రాండ్ గుర్తింపును కలిగి ఉంది. ఈ లాంచ్పై రియల్మీ ప్రతినిధి మాట్లాడుతూ, రియల్మీ 12 ప్రో సిరీస్ 5జి నిజంగా పోటీని అధిగమించింది. వినియోగదారులకు విలువతో నడిచే ప్రీమియం ఉత్పత్తిని అందించడంలో మా నిబద్ధతను ఇది ఉదహరిస్తుంది. మీరు దీనిని పెరిస్కోప్ టెలిఫోటో టెక్నాలజీ మరియు వినూత్న మాస్టర్షాట్తో చూస్తారు. అల్గారిదం, క్వాల్కామ్ సహకారంతో అభివృాఎద్ధి చేయబడింది, మొబైల్ ఇమేజింగ్ యొక్క సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మా అంకితభావాన్ని నొక్కిచెప్పిందన్నారు.

### వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి సంస్థతో
## గూడీబ్యాగ్ భాగస్వామ్యం



హైదరాబాద్ : ఎకోవాని వేస్ట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (గూడీబ్యాగ్) మరియు వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల క్యాంపస్లో స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను పెంపొందించడానికి భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. ఎంవోయూ కింద, పర్యావరణ అనుకూల వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిష్కారాలను ప్రోత్సహించడంలో అగ్రగామిగా ఉన్న గూడీబాగ్, క్యాంపస్లోని పొడి వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీకి వ్యర్థ నిర్వహణ సేవలను అందిస్తుంది. ప్రతిగా, సంస్థ ఆవరణలో ఉత్పత్తి అయ్యే పొడి చెత్తకు గూడీబ్యాగ్కు అనుమతినిస్తుంది.
ఇందులో భాగంగా, వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ సరైన వ్యర్థాల విభజనను ప్రోత్సహించడానికి క్యాంపస్ అంతటా డ్రై రా మెటీరియల్ మరియు వెట్ రా మెటీరియల్ అని లేబుల్ చేయబడిన ప్రత్యేక డబ్బాలను ఏర్పాటు చేస్తుంది. శుభ్రపరిచే విభాగం అన్ని పొడి చెత్తను సేకరించి, వారానికి రెండుసార్లు సేకరించడానికి గూడీబ్యాగ్ కోసం నిర్దేశించిన ప్రదేశంలో ఉంచుతుంది. ఈ సహకారంపై గూడీబ్యాగ్ వ్యవస్థాపకుడు సిఈఓ అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ స్థిరమైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించే మా మిషన్లో వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ టెక్నాలజీతో భాగస్వామ్యం కావడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సహకారం క్లీనర్ను రూపొందించడంలో మా నిబద్ధతను తెలియజేస్తుంది. మరియు పచ్చదనంతో కూడిన వాతావరణం.. మేము కలిసి విద్యార్థులలో పర్యావరణ బాధ్యత భావాన్ని కలిగించడం మరియు సానుకూల మార్పును ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## రాజమండ్రిలో హెూండా రోడ్డుభద్రతా అవగాహన



రాజమండ్రి: ప్రతి వ్యక్తి యొక్క భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఉంటుందని హెచ్ఎంఎస్ఐ అభిప్రాయపడింది. రోడ్డు భద్రతపై అవగాహన లక్షలాది మంది పౌరులకు చేరేలా చేసేందుకు, దేశంలోని వివిధ ప్రాంతాలలో తరచూ రోడ్డు భద్రత అవగాహన ప్రచారాలను సంస్థ నిర్వహిస్తోంది. అటువంటి ప్రచారం ఇటీవల రాజమండ్ర నగరంలో జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారిపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. భాష్యం పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా హెచ్ఎంఎస్ఐ అపూర్వమైన మైలురాయిని సాధించింది. ఇక్కడ అది 2100 కంటే ఎక్కువ మంది పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది సభ్యుల క్రియాశీల భాగస్వామ్యాన్ని చూసింది. ఈ ప్రచారంలో భాగంగా స్లోగన్ రైటింగ్, పోస్టర్ మేకింగ్ పోటీ, రోడ్ సేఫ్టీ క్విజ్ మరియు ఆర్టికల్ రైటింగ్ కాంపిటీషన్ వంటి కార్యకలాపాలను నిర్వహించారు.

### శీతాకాలం కోసం రిక్యూయల్
## 'హెూలీ గ్రెయిల్ మాయిశ్చరైజర్'



పోషకమైన మాయిశ్చరైజర్ను 'హోలీ గ్రెయిల్ మాయిశ్చరైజ ర్'గా రిక్యూయల్ కంపెనీ వారు రూపొందించారు. ఇది సెరామైడ్ల ఉనికి చర్మం యొక్క తేమ నిలుపుదల సామర్థ్యాన్ని పెంచు తుంది మరియు రాజీపడిన చర్మ అవరోధాన్ని బలపరుస్తుంది, ముఖ్యంగా శీతాకాలపు తీవ్రమైన ప్రభావాలకు వ్యతిరేకంగా, మీ చర్మాన్ని మృాఎదువుగా మరియు మృాఎదువుగా చేస్తుంది. హైలురోనిక్ యాసిడ్ మీ చర్మం యొక్క బయటి పొరలను హైడ్రేట్ చేయడమే కాకుండా కాలక్రమేణా దాని ఆకృాఎతిని మెరుగుపరుస్తుంది. దీని నాన్-కామెడోజెనిక్ సూత్రీకరణలు బ్రేకవుట్-పీడిత చర్మం కోసం స్నేహపూర్వకంగా చేస్తాయని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది.

### హెచ్డిఎఫ్సి బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ 30 ఏళ్ల వృద్ధి




ముంబై : హెచ్డిఎఫ్సి బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్, ఓపెన్-ఎండ్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్, 1 ఫిబ్రవరి 2024న దాని 30-ఏళ్ల అద్భుతమైన ప్రయాణంలో మైలురాయిని సూచిస్తుంది. దీర్ఘకాలిక మూలధన ప్రశంసలు మరియు ఆదాయాన్ని సాధించాలనే ప్రాథమిక లక్ష్యంతో ఈక్విటీ మరియు డెట్ పెట్టుబడుల మధ్య డైనమిక్ కేటాయింపు, ఫండ్ దాని ప్రారంభం నుండి 18% సిఏజిఆర్ని అందించింది. మూడు దశాబ్దాల కాలంలో, ప్రారంభంలో రూ. 1,00,000 ప్రారంభ పెట్టుబడి రూ. 1.58 కోట్లు (158 రెట్లు). ఈ విజయం ఫండ్ తన పెట్టుబడిదారుల కోసం సంపదను సృాఎష్టించే లక్ష్యం తో ముందుకు సాగుతోంది. హెచ్డిఎఫ్సి బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ డైనమిక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది, ఈక్విటీ మరియు డెట్ సాధనాల మధ్య కేటాయింపులను చురుకుగా నిర్వహిస్తుంది. ఈక్విటీ పెట్టుబడులకు సంబంధించిన విధానం విస్తృాఎత ఫ్రేమ్వర్క్ ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది,

## అమెరికా ఎన్నికల్లో జోక్యం చేసుకోబోం : బైడెన్‌కు జిన్‌పింగ్ హామీ

అమెరికా: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తమ దేశం జోక్యం చేసుకోబోదని చైనా () అధ్యక్షుడు జిన్పింగ్ నుంచి జోబైడెన్కు హామీ లభించింది. ఈ విషయాన్ని ఆంగ్ల పత్రిక సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. వీరిద్దరూ నవంబర్లో భేటీ అయిన సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకొంది.
గత వారం బ్యాంకాక్లో 12 గంటల పాటు జరిగిన ఇరు దేశాల విదేశాంగ శాఖ మంత్రుల సమావేశంలోనూ మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. నాడు చైనా మంత్రి వాంగ్యీ మాట్లాడుతూ.. తాము అమెరికా ఎన్నికల్లో జోక్యానికి దూరంగా ఉంటామని వునరుద్ఘాటించారు.
2016 అమెరికా ఎన్నికల్లో విదేశీ శక్తులు జోక్యం చేసుకొన్నట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వచ్చాయి.
నాడు రష్యా ఇంటెలిజెన్స్ సంస్థలు డెమోక్రటిక్ నేషనల్ కమిటీకి చెందిన కీలక సమాచారాన్ని లీక్ చేశాయి.
అధ్యక్ష రేసులో ఉన్న హిల్లరీ క్లింటన్ ఆ దెబ్బతో ఓటమి పాలయ్యారు. నాటి నుంచి ఇరాన్, క్యూబా, చైనా ఏజెంట్లు తరచూ ఎన్నికల్లో జోక్యం చేసుకొంటున్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. చైనాకు బలమైన సైబర్ బలగం, సామర్థ్యాలున్నాయి. 2020 ఎన్నికల సమయంలో అమెరికా ప్రజలను ప్రభావితం చేసేలా తప్పుడు సోషల్ మీడియా ఖాతాలను సృష్టించాలని అప్పట్లో బీజింగ్ నుంచి ఆదేశాలు వెలువడినట్లు తెలిసింది.
గతానుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అమెరికాలో ఎఫ్బీఐ, జస్టిస్ డిపార్ట్మెంట్ చర్యలు చేపట్టాయి.
ఇటీవల చైనీస్ హ్యాకింగ్ యత్నాన్ని కూడా భగ్నం చేసినట్లు ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది.



# నినాదంకే పరిమితమైన గరీబీ హఠావో



- బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగం
- భారత సంస్కృతి, సభ్యత ఎంతో చైతన్యవంతమైనవి
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

డిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. నూతన భవనంలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. కొత్త పార్లమెంట్లో ఇదే తన తొలి ప్రసంగం అని తెలిపారు. భారత సంస్కృతి, సభ్యత ఎంతో చైతన్యవంతమైనవని కొనియాడారు.

**రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలివే..**

శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్గా జరుపుకొంటున్నాం. తెలంగాణలో సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటు కానుంది. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం గర్వకారణం.గతేడాది మన దేశం ఎన్నో ఘనతలు సాధించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. ఆదిత్య ఎల్-1 మిషన్ను విజయవంతంగా ప్రయోగించింది. జీ20 సమావేశాలను ఘనంగా నిర్వహించుకున్నాం. ఆసియా క్రీడల్లో తొలిసారి 107, పారా క్రీడల్లో 111 పతకాలను సాధించాం. తొలిసారిగా నమోభారత్ రైలును ఆవిష్కరించాం. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా నారీశక్తి వందన్ అధినియమ్ బిల్లును ఆమోదించుకున్నాం.మన చిన్నతనం నుంచీ గరీబీ హఠావో నినాదాన్ని వింటున్నాం. కానీ, జీవితంలో తొలిసారి పేదరికాన్ని పెద్ద ఎత్తున పారదోలడం చూస్తున్నాం. గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా దేశం ముందుకెళ్తోంది.శతాబ్దాలుగా కలలు కంటున్న రామమందిర నిర్మాణం సాకారమైంది. ఎన్నో ఆటంకాలను అధిగమించి ఆలయాన్ని ప్రారంభించాం.దేశంలో 5జీ నెట్వర్క్ వేగంగా విస్తరిస్తోంది. కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చాం. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకెళ్తున్నాం. రక్షణ, అంతరిక్ష రంగంలో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. యూపీ, తమిళనాడులో రక్షణ కారిడార్లు ఏర్పాటయ్యాయి. రక్షణ రంగ ఉత్పత్తులు భారత్లో తయారవడం గర్వకారణం.ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచింది. ఆత్మనిర్భరత, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయి.ఇటీవల యావత్ ప్రపంచం కరోనా వంటి మహమ్మారిని, యుద్ధాలను చవిచూసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలపై భారం పడకుండా చూసుకున్నాం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచాం. కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ అందించాం. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి.. లాభాలను అందించడమే మా లక్ష్యం. కిసాన్ సమ్మాన్ ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నాం.ఉజ్వల కనెక్షన్లు పది కోట్లు దాటాయి. రూ.7లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులకు భారం పడకుండా పన్ను సంస్కరణలు తీసుకొచ్చాం.ఆవాస్ యోజన పథకం ద్వారా సామాన్యులకు నీడ కల్పిస్తున్నాం. 4.10కోట్ల మందికి పక్కా ఇళ్లు నిర్మించాం. పదేళ్లలో వేల ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. 2 కోట్ల మంది మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. ట్రాన్స్జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం.యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదలు అనే నాలుగు స్తంభాలపై దేశాభివృద్ధి ఆధారపడి ఉందని విశ్వసిస్తున్నాం. సరిహద్దుల్లో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. ఉగ్రవాదం, విస్తరణవాదానికి మన దళాలు గట్టిగా బదులిస్తున్నాయి. నక్సల్ ఘటనలు భారీగా తగ్గాయి. జమ్మూకశ్మీర్లో సురక్షిత పరిస్థితులు నెలకొన్నాయి.గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో మన దేశం ప్రపంచంలోనే ఐదో స్థానంలో నిలిచింది. దేశంలో లక్షకు పైగా స్టార్టప్లు ఏర్పాటు చేశాం.పర్యాటక రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాం. అండమాన్, లక్షద్వీప్ వంటి ప్రాంతాలపై పర్యాటకులకు ఆసక్తి పెరిగింది. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ తర్వాత 13లక్షల మంది బాలరామ్ను దర్శించుకున్నారు.

## రాహుల్ గాంధీ కారుపై రాళ్ల దాడి..

- భారత్ జోడో న్యాయ యాత్రకు బ్రేక్!
- బెంగాల్, బీహార్ సరిహద్దులో కాన్వాయ్‌పై దాడి
- రాహుల్ యాత్రకు పదే పదే ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆరోపణ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర కాన్వాయ్పై ఈరోజు బెంగాల్, బీహార్ సరిహద్దులో దాడి జరిగింది. బెంగాల్లోని మాల్దాలో ఈ ఘటన చోటుచేసుకోగా.. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో రాయి విసరడంతో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు.ఈ ఘటన నేపథ్యంలో మాల్దాలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాన్వాయ్ను కొందరు టార్గెట్ చేశారని అక్కడి నేతలు పేర్కొన్నారు. ఈ దాడి ఘటన వెనుక అధికార పార్టీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ధృవీకరణ రాలేదు. రాహుల్ న్యాయ యాత్రకు పదే పదే అడ్డంకులు జరుగుతున్న నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లేఖ పంపారు.ఈ క్రమంలోనే మాల్దాలోకి ప్రవేశించిన తర్వాతే అయన భయాలు నిజమయ్యాయి. బెంగాల్-బీహార్ సరిహద్దుల్లో ఈ దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై విచారణ జరపాలని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రదీప్ భట్టాచార్య డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు.మరోవైపు తృణమూల్ ప్రభుత్వం ఈ యాత్రకు సహకరించడం లేదని కాంగ్రెస్ ఆరోపించింది. ముర్షిదాబాద్ జిల్లాలోకి అడుగుపెట్టిన తర్వాత రాహుల్ బస చేయాల్సిన స్టేడియానికి కూడా అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ తెలిపింది. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించింది.

# హెచ్-1బీ వీసాల్లో మోసాలకు చెక్

- ఎంపిక ప్రక్రియలో కొత్త రూల్స్
- కొత్త నిబంధనలు తీసుకొచ్చిన అమెరికా
- దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు

వాషింగ్టన్: హెచ్-1బీ వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీ చేసే వీసాల ఎంపిక ప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై, ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా.. ఒకే అప్లికేషన్గా పరిగణించనున్నారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా.. దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడం కోసం ఈ కేంద్రీకృత-ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ, వలస సేవల విభాగం (యుఎస్సిఐఎస్ ) వెల్లడించింది.
2025 ఆర్థిక సంవత్సరానికి గానూ మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఈ నిబంధనలను అమలు చేయనున్నారు. అంతేగాక, ప్రతి లబ్ధిదారు సరైన పాస్పోర్టు వివరాలు, ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దు చేసే అధికారం యూఎస్సీఐఎస్కు ఉంటుంది. పాస్పోర్టు, ఇతర గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారుడి రిజిస్ట్రేషన్ను పరిగణనలోకి తీసుకుంటారు.
అమెరికాలోనే హెచ్-1బీ వీసాల రెన్యువల్ ప్రారంభం
హెచ్-1బీ వీసాల కోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి 6 నుంచి మార్చి 22 వరకు కొనసాగనుంది. ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు.. రిజిస్ట్రేషన్, దరఖాస్తు రుసుము చెల్లింపుల కోసం తప్పనిసరిగా యుఎస్సిఐఎస్ ఆన్లైన్ అకౌంట్ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ అకౌంట్లను తెరుచుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఫామ్ ఐ-129, నాన్-క్యాప్ హెచ్-1బీ పిటిషన్ల కోసం ఫామ్ ఐ-907 పత్రాలను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందని యుఎస్సిఐఎస్ వెల్లడించింది.
వృత్తి నిపుణులకు ప్రతి ఏడాది పరిమిత సంఖ్యలో హెచ్-1బీ వీసాలు జారీ చేస్తారు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ కోసం మరో 20వేల




వీసాలను కేటాయిస్తారు. నాన్ ఇమిగ్రేషన్ (అమెరికాలో కొంతకాలం ఉండేందుకు) కింద ఇచ్చే హెచ్-1బీ వీసాలు పొందే వారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీ చేస్తుంటారు.అయితే, గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గతేడాది ఈ వీసాల కోసం ఏకంగా 7.80 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఒకే లబ్ధిదారుని తరఫున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విధానంలో అనుచిత ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలను తీసుకొచ్చారు.

## మళ్లీ పగ్గాలు చేపట్టాక పూర్తి స్థాయి బడ్జెట్

- ఎన్నికల సంవత్సరం కావడంతో మధ్యంతర బడ్జెట్ సమర్పణ
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- తాత్కాలిక బడ్జెట్లో మహిళా రైతులకు ప్రాధాన్యం
- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు రెట్టింపు?



న్యూఢిల్లీ: కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెడతామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. లోక్సభ ఎన్నికలు దగ్గరపడుతుండటం, ఇది ఎన్నికల సంవత్సరం కావడంతో ఈసారి మధ్యంతర బడ్జెట్ సమర్పణ ఉంటుంది. ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ను సమర్పించనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1వ తేదీన తాత్కాలిక బడ్జెట్ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రంగం సిద్ధమైంది. బడ్జెట్కు ముందు రోజు లోక్సభలో ప్రవేశపెట్టాల్సిన ఎకనామిక్ సర్వేను ఈసారి ఎన్నికల సంవత్సరం కావడంతో సభలో ప్రవేశపెట్టడం లేదు. బుధవారంనాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం చేయడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తాత్కాలిక బడ్జెట్లో ప్రధానంగా మహిళా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే నగదు సాయాన్ని కేంద్రం రెట్టింపు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాల అనంతరం ఏ క్షణమైనా లోక్సభ ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే వీలుంది.




## ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్..?

న్యూఢిల్లీ ... భారతదేశం వాస్తవ జీడీపీ వృద్ధి 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేస్తుంది. మధ్యంతర కేంద్ర బడ్జెట్కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలను పేర్కొంది. 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదని, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పేర్కొంది. రానున్న మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పేర్కొంది.
పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచం కేవలం 2 శాతం వృద్ధి సాధించబోతుందని, కానీ భారత్ రానున్న రోజుల్లో 7 శాతం వృద్ధి సాధించబోతున్నట్లు ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీన్ని ఎకనామిక్సర్వేగా భావించకూడదని నాగేశ్వరన్ స్పష్టం చేశారు.
ఆర్థికనివేదిక ప్రకారం భారతదేశ వృద్ధిని రెండు దశలుగా విభజించారు. 1950 నుంచి 2014 వరకు ఒకదశ. 2014-2024 వరకు రెండో దశగా పరిగణించారు. 2012-13, 2013-14 మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ బలహీనపడినట్లు నివేదిక చెప్పింది. దాంతో జీడీపీ 5 శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు చేసినట్లు తెలిసింది. ఆహార ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండడం, ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు.. వంటి అంశాలు గతంలో వృద్ధి క్షీణించేందుకు కారణాలుగా మారినట్లు నివేదికలో వెల్లడించారు.
మినీ ఎకనామిక్ సర్వేగా పరిగణించిన ఈ నివేదిక అన్ని సానుకూల పరిణామాలు, సవాళ్లను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది. మరోవైపు ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ ప్రకారం భారత్ వచ్చే మూడేళ్లలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మారుతుందని తెలిసింది. 2030 నాటికి జపాన్, జర్మనీలను అధిగమించి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది.

నేటితో ముగిసిన పదవీ కాలం...

## హైకోర్టులో తెలంగాణ సర్పంచ్‌ల పిటిషన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనవరి 31తో తమ పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే తమ పదవీ కాలం పొడిగించేలా సూచించాలని తెలంగాణ సర్పంచ్లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజుతో సర్పంచ్ల పదవీ కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో వారు హైకోర్టును ఆశ్రయించారు.గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్లో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకపోతే తమ పదవీ కాలం పొడిగించేలా సూచించాలని కోరారు. కానీ ప్రత్యేక అధికారులను నియమించకుండా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. హైకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలు వాయిదా వేసింది.

# చిరంజీవికి పద్మ విభూషణ్ ఇచ్చింది బీజేపీలో చేరతారని కాదు: కిషన్ రెడ్డి

- ఇటీవల మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్
- బీజేపీలో చేరతారనే ఆయనకు అవార్డు ప్రకటించారంటూ ప్రచారం
- బీజేపీ పద్మ అవార్డుదారులను ఎవరినీ పార్టీలోకి ఆహ్వానించలేదన్న కిషన్ రెడ్డి
- ఎవరైనా పార్టీలోకి వస్తామంటే స్వాగతిస్తామని వెల్లడి
- జనసేనతో పొత్తుపై సమాధానం దాటవేసిన వైనం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పై స్పందించారు. చిరంజీవికి పద్మ విభూషణ్ ఇచ్చింది ఆయన బీజేపీలో చేరతారని కాదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక మందికి పద్మ అవార్డులు ఇచ్చిందని, వారందరూ బీజేపీలోకి వస్తారని అవార్డులు ఇవ్వలేదంటూ కిషన్ రెడ్డి ఆ తరహా ప్రచారాన్ని ఖండించారు. బీజేపీ ప్రభుత్వం ఎక్కడా కూడా పద్మ అవార్డుదారులను పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. గుర్తింపునకు నోచుకోని కవులు, కళాకారులను గౌరవించాలన్న ఉద్దేశంతో ఇటీవల కేంద్రం పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించిందని, కొందరికి పద్మ భూషణ్, పద్మ విభూషణ్ ప్రకటించిందని, వారందరూ బీజేపీలోకి వస్తారని అవార్డులు ఇచ్చామన్న వాదన అర్థరహితం అన్నారు. ఒకవేళ వాళ్లలో ఎవరైనా బీజేపీలోకి వస్తామంటే వద్దనబోమని, ఇది ప్రజాస్వామ్యం అని, ఎవరు ఏ పార్టీలో అయినా చేరొచ్చని కిషన్ రెడ్డి వివరించారు. ఇక, జనసేనతో పొత్తు గురించి గతంలోనే చెప్పామని క్లుప్తంగా సమాధానమిచ్చారు. అప్పటికీ ఓ విలేకరి జనసేనతో పొత్తుపై రెట్టించి అడగడంతో, ఇంకేమైనా విషయాలు ఉన్నాయా? అంటూ కిషన్ రెడ్డి నవ్వుతూ అడిగారు. అంతకుముందు ఆయన పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఫిబ్రవరి 2న రాష్ట్ర స్థాయి బీజేపీ సమావేశం జరగనుందని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల కార్యాచరణ, ప్రణాళికపై చర్చిస్తామని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కోసం జాతీయ స్థాయి ప్రక్రియ చేపడతామని వివరించారు. రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి ఆశావహుల పేర్లను పంపిస్తుందని, కేంద్ర నాయకత్వం పరిశీలన జరిపి అభ్యర్థులను నిర్ణయిస్తుందని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తాను ఎక్కడినుంచి పోటీ చేస్తాననేది అధిష్ఠానం నిర్ణయిస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన యాదాద్రి అర్చకులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేసే పలువరు మినిస్ట్రియల్, అర్చక, నాల్గవ తరగతి ఉద్యోగులు బుధవారం సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రి కి అందించారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.
వసంత పంచమికి మంత్రిని ఆహ్వానించిన పురోహితులు
**వసంత పంచమి ఆహ్వానం** : నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారిని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. వసంత పంచమిని పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి హోదాలో మంత్రి సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరారు. వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలిచ్చారు. ఈ సందర్భంగా వసంతి పంచమి మహోత్సవ ఆహ్వాన గోడ పత్రికను మంత్రి ఆవిష్కరించారు. బుధవారం మంత్రి సచివాలయ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ జ్యోతి, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీ శ్రీకాంత్ రావు, ఆలయ ఈవో విజయ రామారావు, ప్రధానర్చకులు సంజీవ్ పూజారి, వేదపండితులు నవీన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాగ్ కన్నెర్ర?

- గత సర్కారు డొల్లతనంపై నివేదికలో ప్రస్తావన!
- రాజకీయ ప్రకంపనలు సృష్టించనున్న అసెంబ్లీ సమావేశాలు
- కెసిఆర్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి ఆడిట్ అస్త్రం
- లోతుగా కొనసాగనున్న అధ్యయనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధిహైదరాబాద్: త్వరలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం రాజకీయ ప్రకంపనలు సృష్టించనున్నది. అసెంబ్లీ ఎన్నికలలోనే కాకుండా, అనంతరం కూడా కాళేశ్వరం అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నది. ఫలితంగానే ఈ విషయమై ప్రత్యేకంగా ప్రభుత్వం ఫోకస్ చేసింది. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన అంశాలు సర్కార్ చేతికి చిక్కాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించిన నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారం కాంగ్రెస్ సర్కార్ కు అందింది. కాదు నివేదిక ప్రాతిపదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయాలు ప్రకటించే అవకాశాలు లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన పలువురు మంత్రులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కాళేశ్వరం నిగ్గు తేలుస్తామంటూ స్పష్టీకరించారు. ఇప్పటికే నిపుణుల కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలలోవు
ఒకవైవు కాగ్ నివేదిక, మరోవైవు నిపుణుల కమిటీ సమర్పించనున్న



నివేదిక నేపథ్యంలో కఠినమైన నిర్ణయాలకు తెర లేచే అవకాశం ఉంది. కాగ్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో గత ప్రభుత్వ డొల్లతనం బయటపడినట్లు తెలుస్తోంది. నివేదిక వివరాలను అటు కాగ్ యంత్రాంగం కానీ, ఇటు సర్కార్ గాని గోప్యంగా ఉంచడం జరిగింది. ఈ నివేదికపై లోతుగా అధ్యయనం చేసిన తర్వాతనే నేరుగా అసెంబ్లీలో స్పందించాలని నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చినట్టు సమాచారం. గత ప్రభుత్వంపై మరికొన్ని ఆరోపణ అస్త్రాలు సంధించడం ద్వారా తీవ్రమైన చర్యలకు ఉపక్రమించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడ గమనార్హం.
ఈ పరిణామాల నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ తెలంగాణ ప్రభుత్వానికి నివేదికను అందించడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఈ ప్రాజెక్టు పనితీరుకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించినట్లు అకౌంటెంట్ జనరల్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ప్రణాళిక, పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థిక వనరుల సమీకరణపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. రానున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఉభయ సభల్లో ఈ నివేదికను ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదికను ఇచ్చినట్లు అకౌంటెంట్ జనరల్ తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి అన్ని అంశాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. పునరావాసం, డిజైన్ మొదలు టెండరింగ్ విధానం, వృథా ఖర్చు, చెల్లింపులు, అంచనాలు ఇలా అన్నింటిపై ఆడిట్ చేసింది. అలాగే ఈ ప్రాజెక్టుపై లేవనెత్తిన అభ్యంతరాలు, గత ప్రభుత్వం ఇచ్చిన వివరణలతో కూడిన పూర్తి వివరాలను నివేదికలో పొందుపరిచింది.



# ఇంద్రవెల్లి కొండల్లో కదులుతున్న దండు

## ప్రపంచంలో అతిపెద్ద జాతర నాగోబా జాతర

**ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటైన నాగోబా జాతరకు అంతా సిద్ధం చేస్తున్నారు మెస్రం వంశస్తులు. 2024 ఫిబ్రవరి 9 పుష్యమాస అమావాస్య అర్ధరాత్రి నాగదేవతకి పవిత్ర గోదావరి నదీజలాభిషేకంతో జాతర ప్రారంభమవుతుంది. తొలినుంచి వస్తున్న ఆచారాలకి అనుగుణంగా జన్నారం మండలం కలమడుగుకు సమీపంగా పారే గోదావరి నుంచి ప్రత్యేకమైన కుండలలో జలాన్ని తీసుకువస్తారు మేస్రం కులస్తులు! వాటితో నాగోబా దైవానికి అభిషేకం జరపడంతో జాతర మొదలవుతుంది. రాత్రంతా నాగదేవతకి మహాపూజ నిర్వహిస్తారు. అది మొదలు వరుసగా 5 రోజులపాటు కోలాహలంగా జాతర కొనసాగుతుంది. ఫిబ్రవరి 11న ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. దీనికి స్థానిక ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా అధికారులందరూ హాజరవుతారు. ఈ దర్బార్‌లో గిరిజనులు తమ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లి అక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది.**



పుష్యమాసంలో వచ్చే అమావాస్యరోజున, గిరిజనులు నాగోబా జాతరను ఎంతో సంబరంగా జరుపుకుంటారు. ఈ రోజు వారి ఆరాధ్య దైవమైన 'నాగోబా' పురివిప్పి నాట్యంచేస్తాడని వారి నమ్మకం. నాగోబా' దేవాలయం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఉంది. మనరాష్ట్రం నుంచే కాకుండా పక్కరాష్ట్రాలనుంచీ లక్షలాదిమంది గిరిజనులు ఈగ్రామానికి చేరుకుని నాగోబా జాతరలో పాల్గొంటారు. ఈ జాతరకు ఎన్నో వందల ఏళ్ళ చరిత్ర ఉంది.

ఈ జాతరకు 16 రోజుల ముందు అంటే పుష్యమాస పౌర్ణమికి ఒకరోజు ముందు కొంతమంది గిరిజనులు పవిత్ర నాగోబా ఆలయం నుంచి కలశం తీసుకుని గోదావరి జలం తేవటానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న జన్నారం మండలం కలమడుకు వరకు నడిచి వెళ్ళి గోదావరి జలం తీసుకు వస్తారు. ఇక్కడ గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత దర్శనమిచ్చాడనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్రంగా గిరిజనులు భావిస్తుంటారు. ఇక్కడ సేకరించిన జలంతో నిండిన కలశాన్ని నలభై కిలోమీటర్ల దూరంలోని 'పూసినగూడ' గ్రామానికి లేదా ప్రధాన పూజారి ఉండే నార్నూరు మండలం గుంజాల గ్రామానికి తెచ్చి అక్కడ ఒకరోజు ఉన్న తరువాత కేస్లాపూర్‌కు 8కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి అక్కడ వెలసిన ఇంద్రాదేవిని సామూహికంగా పూజలు జరుపుతారు. అక్కడి నుంచి బయలుదేరి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద 4 రాత్రులు, ఒక పాకలో 3 రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరేగిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రిచెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి 10కి.మీ. దూరంలోని సిరికొండ చేరుకుంటారు. పుష్య అమావాస్య రోజున కలశం ఉంచిన మర్రిచెట్టు దగ్గర పుట్టను తయారు చేసి ఆలయం ప్రక్కన ఉన్న పూజామందిరం మట్టితో అలికి అమావాస్య అర్ధరాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగ దేవతను అభిషేకిస్తారు. గిరిజన తెగకు చెందిన మెస్రం వంశస్తులు దేశంలో ఏ మారుమూల ఉన్నా తప్పనిసరిగా ఈ జాతరకు హాజరై నాగదేవతను పూజిస్తుంటారు



### 22 పొయ్యిల మీదే వంట

జాతరకు వచ్చే మెస్రం వంశీయులు వేల మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఈ పొయ్యిలు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మెస్రం వంశీయుల వంతుల వారిగా వంట చేసుకుంటారు. మిగిలిన వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు.

## ఆచార పద్ధతులు అంతరించిపోతుండటంపై ఆందోళన

ఆదివాసులు మిగిలన కొద్దిపాటి మూలవాసి సమూహాల గుర్తులు ... ఆదునిక సమాజం హైందవం పేరుతో వారి ఆహారానికి,ఆహార్యానికి దూరం చేస్తోంది.. ఆదిలాబాద్ జిల్లాలోని అడవుల్లో గోండు గిరిజనుల్లోని మెస్రం వంశస్థులు జరిపే అతిపెద్ద గిరిజన జాతర నాగోబా జాతర....ఈ జాతర వారి జివితానికి సంబందించింది...చెట్టుకోకరు గుట్టకోకరు నివసించే గోండులు , కోలామ్ లు , పరదాన్ లు అనే గిరిపుత్రులు ఈ జాతరతో కలుస్తారు...తమ బందువులను కలవడమే కాదు కోత్త బందాలకు నాంది ఈ నాగోబా జాతర... వారం పది రోజుల పాటు జాతర కోసం ఎడ్ల బండ్ల పై , కాలి నడక న ఇంద్రవెల్లి మండలంలోని కెస్లాపూర్ కు తరలివస్తారు... దారిలో ఎంతో నిష్టగా క్రమశిక్షణతో ప్రకృతితో మమేకమవుతునే నాగోబా చెంతకు చెరుతారు.. నాగోబా జాతరలో ప్రధానంగా జంతువుల బలి ఇచ్చి తర్వాత వాటితో పండుగను ఆస్వాదించడం గిరిజనులు ఆనవాయితి...కాని ఇప్పుడు ప్రభుత్వాలు అదికారిక జాతరగా జరపడం జంతు బలులు నిషేదించడం అంతా జరిగిపోయింది...జాతరను ఎన్నో సంవత్సరాలుగా చేస్తు వస్తున్న అడవిబిడ్డలకు రాను రాను తమ ఆచారలను పద్దతులు ఎవరో గుంజుకుంటున్నారనే బావన కలుగుతుంది...ముందు నాగోబా జాతర అంటే గిరిజనులది మాత్రేమే కాని ఇప్పుడు మైదాన ప్రజలు వస్తుండడంతో వీరి సాంప్రదాయాలు పోయి వారి ఆదునిక పోకడలు పెరిగి పోతున్నాయ్...ఇదే మాట నలబై యెండ్ల కింద నాగోబాను సందర్శించిన హైమన్ డార్ఫ్ తన పరిశోధనా పుస్తకాల్లో రాశారు.... ప్రతియేట తమదైన పండగను తమకు కాకుండా చెస్తున్నారనే కోపాన్ని పంటి కింద అనుచుకుంటున్నారు గిరిజనులు... పాత తరానికి చెందిన సాంప్రదాయ గోండు పెద్దలు ఎక్కడికో పరాయిదేశానికి వచ్చామన్న భావనతో ఉన్నారు...గోండులకోసం గోండుల చేత జరుపుకునే స్వంత ఉత్సవంలో ఇప్పుడు పూర్తిగా బయటివాల్లమైపోతున్నామనే బాదపడుతున్నారు... సురుజి మహారాజ్ సంస్కరణోద్యమం పేరుతో పూర్తిగా హైందవికరించబడ్డామని మరికోందరు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు....

గోండుల స్థితిగతులపై ట్రైబ్స్ అఫ్ ఇండియా ...ద స్ట్రగుల్ సర్ వైవల్ అనే పుస్తకంలో హైమన్ డార్ఫ్ గోండుల స్థితిగతులపై నాగోబా జాతర పై పరిశోదించి రాసిన వ్యాసాలలో అప్పటి పరిస్థితి వివరించారు... .... పూర్తిగా మెస్రం వంశస్థులదే అయిన నాగోబా ఆలయం... 1977 లో కేస్లాపుర్ లోని నాగోబా దేవాలయ కమిటి లో మర్సకోల కాశిరాం ( అధ్యక్షుడు) ఉన్న సమయంలో దేవాదాయ శాఖ సిబ్బంది కోశాదికారిగా ఉండేవారు...ఆ సమయంలోనే పూర్తిగా మెస్రం వంశస్థులు పట్టు కోల్పోయి.. గోండులకు హిందువులకు కలిపి ఓకే దేవాలయంగా మార్చేసారు...ఈ ఆలయాన్ని గణ పూజారి మెస్రం నాగు వ్యతిరేఖించాడు...మన సంప్రాదాయలన్ని పోయి హైందవ సాంప్రదాయంలో మనం మగ్గిపోవాల్సి వస్తుందని తన జాతికి అధికారులకు వివరించాడు..కాని ఆయనను పట్టించుకోలేదు...చివరకు ఆయన భయాలన్ని నిజమయ్యాయి.... పై మాటలు మనవ పరిణామ శాస్త్రవెత్త హైమన్ డార్ఫ్ తన పుస్తకం లో రాసుకున్నారు.... అప్పుడే అట్లా ఉంటే ఇప్పటి పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి.."మేం జంతుబలులు చేసేది యజ్ఞ యాగాదుల్లో దహనం చేయడానికి కాదు...మేం ఆహారంగా తినే జంతువులనే దేవుని మందు కోస్తాం" అని ..దాని ద్వారా తమ దేవుల్లకు తమ ఆహారాన్ని నైవేద్యంగా ఇస్తామని గిరిజనులు అంటున్నారు..... ప్రతిరోజు నగరాల్లో, టౌన్ లలో మటన్ షాప్ లు చికెన్ షాప్ లలో జంతువులును చంపడాన్ని జంతుబలులుగా చూడని వారు తమ ఆహారాన్ని మాత్రమే జంతుబలులుగా ఎందుకు చూస్తారని మండిపడుతున్నారు.... మా సాంప్రదాయలని మాకు వదిలేయాలని

హైందవికరించి మా హక్కులను హరించవద్దని గిరిదనులు డిమాండ్ చెస్తున్నారు... సంవత్సరానికోసారి కలుసుకునే బందువులంతా సంతోషంగా ఉండే పండుగను మాకే వదిలేయాలని కోరుతున్నారు...... గోండులకే పరిమితమైన వారి ఆచారాలలో ఇతరుల పెత్తనం పెరిగి పోవడంతో చేసేదేం లేక గుడి వెనక దూరంగా ఓ చిన్న గుడిసెలో తమ పెంపుడు కోళ్లు , మెకలను బలి ఇస్తు తింటున్నారు...గుడి ముందు మాత్రం హిందు సాంప్రదాయలను పాటిస్తు తమకు అంతకు మందెన్నడు తెలియని కోబ్బరికాయలు కోట్టే సంస్కృతిని అలవాటు చెసుకున్నారు....

**సేకరణ శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్**



### 1946 లో మొదటి దర్బార్

నాగోబా జాతర సందర్భంగా ఏర్పాటయ్యే దర్బార్‌కు ఒక ప్రత్యేకత, చరిత్ర ఉన్నాయి. 63 ఏడేళ్ల క్రితం మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరికులంటేనే ఆదివాసులు చూసి భయపడే పరిస్థితులు. అందుకే ఆ గిరిజనుల వద్దకు అధికారులెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించిన సంఘటన జరిగింది. దీంతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థితులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపారు. ఆయన దృష్టి జాతరపై పడింది. కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఇదే సరైన వేదిక అని భావించారాయన. అప్పటి నుంచి గిరజనులంతా ఓ చోట చేరే నాగోబా జాతరలో దర్బార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు.ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ 1946లో మొదట సారి దర్బార్ నిర్వహించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ దర్బార్ కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారు.



# వెండితెరకు పద్మ పురస్కారం

విలక్షణ నటన, విభిన్న రాగాలు.. అద్భుత సౌందర్యం.. ఇలా తెలుగు జివ్వెల వెండితెర నటులకు పద్మ అవార్డులు వస్తున్నాయి. ఇప్పటికే సినీ చరిత్రలో చాలా మంది ప్రముఖులకు పద్మ అవార్డులు దక్కాయి. టాలీవుడ్ నుంచి ఈ అవార్డులు అందుకున్నవారు కూడా ఎక్కువే ఉన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ ప్రతిష్ఠాత్మక అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. వివిధ రంగాల్లో అందించిన సేవలకు గానూ ఈ గౌరవం లభిస్తుంది. తాజాగా ప్రకటించిన అవార్డులలో దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరిని వరించింది.

- ఇప్పటి వరకు అవార్డులు దక్కించుకున్న ప్రముఖులు
- కొంతమందికి రెండుసార్లు పురస్కారం
- చిరంజీవికి గతంలో పద్మశ్రీ.. ఇప్పుడు పద్మ విభూషణ్





మెగాస్టార్ చిరంజీవితో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడికి ఈ అవార్డును ప్రకటించింది అయితే, ఇప్పటివరకు తెలుగు సినీ పరిశ్రమలో పద్మ విభూషణ్ అవార్డ్ కేవలం ఒక్క హీరోకు మాత్రమే వచ్చింది. ఆ తర్వాత ఈ అవార్డ్ అందుకున్న హీరో మెగాస్టార్ కావడం విశేషం. చిరంజీవి కంటే ముందు పద్మ విభూషణ్ అందుకున్న హీరో నట దిగ్గజం దివంగత హీరో అక్కినేని నాగేశ్వర రావు. ఆయన తర్వాత చిరంజీవిని ఈ అవార్డ్ వరించింది. దశాబ్దాల తెలుగు సినీ చరిత్రలో ఈ అవార్డ్ కేవలం ఇద్దరికి మాత్రమే దక్కింది. వీరికి మాత్రమే కాకుండా భాషతో సంబంధం లేకుండా సినీ పరిశ్రమలో చాలా మంది సినీ ప్రముఖులు పద్మ అవార్డులను అందుకున్నారు.



**అవార్డుతో గౌరవం...** దివంగత బాలీవుడ్ సూపర్ స్టార్ దిలీప్ కుమార్ పద్మ విభూషణ్ అవార్డ్ అందుకున్నారు. 2015లో కేంద్రప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది. బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్‌ను పద్మవిభూషణ్ అవార్డ్ వరించింది. 2015లో అమితాబ్ కు పద్మ విభూషణ్ ప్రకటించింది. కోలీవుడ్ సూపర్ స్టార్ తలైవా రజినీకాంత్ కు సినీ రంగంలో చేసిన సేవలకు గానూ 2016లో పద్మ విభూషణ్ అవార్డు దక్కింది. 2011లో దివంగత నటులు అక్కినేని నాగేశ్వరరావుకు పద్మవిభూషణ్ అవార్డ్ ను కేంద్రం ప్రకటించింది. ఇక, ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డ్ వరించింది. 2024లో ఆయనతోపాటు ప్రముఖ నటి వైజయంతిమాల సైతం ఈ అవార్డ్ అందుకోనున్నారు.



**మిథున్ చక్రవర్తి...** నటుడిగా ఎంతో గుర్తింపు సాధించి నటువంటి మిథున్ చక్రవర్తి ముందుగా డాన్స్ ద్వారా అందరికీ పరిచయంవ య్యారు. 1950లో జన్మించిన ఈయన 1976లో మిగ యా' అనే చిత్రం ద్వారా బెం గాలీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి ప్రయత్నంలోని ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లో దూసుకుపోయారు. రాజకీయాల్లో కూడా చురుగ్గా పాల్గొంటున్న ఈయనకు పద్మభూషణ్ అవార్డు దక్కింది.


**ఉషా ఉతప్...** పాప్ గాయనిగా ఎంతో గుర్తింపు పొందిన ఉషా ఉతప్1947 నవంబర్ 8వ తేదీన ముంబై, తమిళ అయ్యారు కుటుంబంలో పుట్టింది. వీరి ఫ్యామిలీ అంతా సంగీతంలో నిశ్నాతులు. ఆ విధంగానే ఉషా కూడా డిఫరెంట్ గొంతుతో పాప్ గాయనిగా మంచి గుర్తింపు పొందింది. ఇండియన్ పాప్ గాయనిగా మంచి పేరు సంపాదించుకొని పద్మభూషణ్ అవార్డుకి ఎంపికైంది.

**ప్యారే లాల్ శర్మ...** శర్మ హిందీ సంగీత దర్శకుడు. కింగ్ ఆఫ్ మెలోడీస్ గా గుర్తింపు సాధించిన ఈయన మహారాష్ట్రకు చెందిన వ్యక్తి. 1940 సెప్టెంబర్ 3న ముంబైలో జన్మించిన ప్యారె లాల్ 8 ఏళ్ల వయసులోనే వయోలిన్ నేర్చుకున్నారు. అంతేకాకుండా 12 ఏళ్ల వయసు వచ్చేసరికి పలు స్టూడియోల్లో వయోలిన్ ప్రదర్శనలు కూడా ఇచ్చారు. దాదావు ఈయన 750 పైగా చిత్రాల్లో మ్యూజిక్ కంపోజ్ చేసి మంచి గుర్తింపు పొందారు. ఈయనకు కూడా పద్మ అవార్డు వరించింది.

**విజయ్ కాంత్...** 27 ఏళ్ల వయసులోనే సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ కాంత్ ఇనక్కుమ్ ఇలామై అనే చిత్రంలో విలన్ పాత్రలో నటించి మంచి గుర్తింపు సాధించారు. ఈ సినిమా తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఎంతో గుర్తింపు పొందిన ఈయన 2005లో డీఎండీకే పార్టీని స్థాపించి పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2023 డిసెంబర్ 28న అనారోగ్యంతో మరణించారు. ఆయనకు పద్మ అవార్డు ఇచ్చారు.


**వైజయంతి మాల...** తెలుగు, తమిళ్ మలయాళ, హిందీ, ఇండస్ట్రీలలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు వైజయంతి మాల. 1933లో జన్మించిన ఈమె 1949లో వజితో తెరంగేట్రం చేశారు. ఈ సినిమా తెలుగులో జీవితం అనే పేరుతో డబ్ అయింది. సినిమా లోనే కాకుండా లోక్ సభలో కూడా పోటీ చేసి గెలుపొం దారు. ఈమె ఎన్నో గొప్ప అవార్డులు కూడా గెలుచు కున్నారు. పద్మ విభూషణ్ అవార్డు దక్కింది.

**చిరంజీవి...** టాలీవుడ్‌లో ఈయన పేరు పరిచయం అవసరం లేదు. ఆరుప దుల వయస్సు ఇప్పటికీ సిని మాల్లో తలదైన స్టైల్‌లో నటిస్తూ దూసుకుపోతున్నారు. ప్రస్తు తం 156వ సినిమా విశ్వంభ రలో కూడా నటిస్తు న్నారు. ఈయన 2006లోనే పద్మభూషన్ అవార్డ్ గెలుచుకున్నారు. ఇప్పుడు పద్మ విభూషణ్ అవార్డు దక్కింది.





## ఒకే కుటుంబం నుంచి ఇద్దరు పద్మాలు

మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం దక్కడంతో కొత్త రికార్డు సొంతమైంది. చిరంజీవి కోడలు, రామ్చరణ్ సతీమణి కొణిదెల ఉపాసన తాతకు గతంలో పద్మవిభూషణ్ వచ్చింది. అపోలో హాస్పిటల్స్ చైర్మన్గా ఉన్న సమయంలో డాక్టర్ ప్రతాప్ సి రెడ్డికి పద్మ విభూషన్ అవార్డును కేంద్రం ఇచ్చింది. దీంతో ఉపాసన కూడా ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఆనందాన్ని పంచుకున్నతి. తన తాతయ్య డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, తన మామయ్య చిరంజీవి కొణిదెలకు అవార్డు వచ్చిందని వివరించారు. కాగా, దేశంలోని 140 కోట్ల మందిలో ఇప్పటి వరకు కేవలం 336 మందికి మాత్రమే పద్మవిభూషణ్ అవార్డు దక్కింది. అందులోనూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి అవార్డు దక్కడం అరుదైన గౌరవంగా చెప్పుకోవచ్చు. అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడిగా డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి వైద్య రంగంలో కీలక పాత్ర పోషించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను దేశంలో అందించాలనే ఆయన నిబద్ధత, సేవలకు గానూ 2010లో పద్మవిభూషణ్ అవార్డు దక్కింది. ఇక భారతీయ చిత్ర రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన ముద్ర వేశారు చిరంజీవి. ఎలాంటి బ్యాక్గ్రౌండ్ లేకుండా స్వయంకృాషితో మెగాస్టార్ స్థాయికి ఎదిగారు. నెంబర్ వన్ హీరోగా దశాబ్దాల పాటు కోట్లాది మంది అభిమానులను అలరించారు. అలాగే ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎంతో మందికి సేవ చేశారు. ఇందుకు గానూ తాజాగా చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు వచ్చింది. అంతేకాకుండా ఇద్దరికీ గతంలో పద్మభూషణ్ అవార్డు కూడా రావడం విశేషం. ప్రతాప్ సి రెడ్డికి కేంద్రం 1991లో పద్మ భూషణ్ ప్రకటించగా.. 2006లో చిరంజీవికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. పద్మ అవార్డుల్లో ఇది అరుదైన గౌరవంగా లిఖితమవుతున్నది.



**అనుపమ్ ఖేర్:** బాలీవుడ్ సీనియర్ నటుల్లో అనుపమ్ ఖేర్ ఒక విశిష్టమైన ఆర్టిస్ట్. మూడు దశాబ్దాలకు పైగా ఎన్నో వందల చిత్రాల్లో మెప్పించిన అనుపమ్ ఖేర్ రంగస్థలం నుంచి బాలీవుడ్ వెండి తెరకు వచ్చిన ఆణిముత్యాల్లో ఒకరు. 1982లో నటుడిగా ఆగమన్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. 1984లో వచ్చిన సారాంష్ చిత్రంతో కెరీర్ పరంగా ఆయన వెనక్కు చూసుకో లేదు. 1989 లో వచ్చిన డాడి చిత్రం మరియు 2005లో వచ్చిన మైనే గాంధీ కో నహీ మారా చిత్రాలలో ఆయన నటనకు నేషనల్ బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ అవార్డు అందుకున్నారు. 2004 లో భారత ప్రభుత్వం పద్మ శ్రీ తో పురస్కారం ఇచ్చి సత్కరించింది. ఆ తర్వాత ఆయనకు దేశంలో మూడో అత్యుత్తమ పౌర పురస్కారమైన పద్మభూషణ్ వచ్చింది.

**అజయ్ దేవగన్...** యాక్షన్ చిత్రాలంటే బాలీవుడ్ లో గుర్తొచ్చే పేరులో అజేయ్ దేవగన్ ఒకరు. 1991 లో ఫూల్ ఔర్ కాంటే చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. నటుడిగా సిల్వర్ జూబ్లి పూర్తి చేసుకున్న అజేయ్ దేవగన్ హీరోగా వర్సెటైల్ అనిపించుకున్నారు. హీరోయిన్ కాజోల్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇద్దరు కలసి సొంత బ్యానర్ లో పలు చిత్రాలు చేశారు. నిర్మాతగా కూడ అజయ్ దేవగన్ పలు చిత్రాలు నిర్మించారు. తండ్రి వీరు దేవగన్ బాలీవుడ్ లో స్టంట్ మాస్టర్ గా చేశారు. కళా కారుడిగా అజయ్ దేవగన్ అందిస్తున్న సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు ప్కకటించింది.

**ప్రియాంక చోప్రా...** బాలీవుడ్ లో వున్న నటి మణుల్లో ప్రియాంక చోప్రా ఒకరు. 2000 సంవత్సరంలో ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్న ప్రియంక.. 2002 లో హమ్ రాజ్ అనే చిత్రంతో బాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. నటిగా తను చేసిన ఫ్యాషన్ చిత్రానికి నేషనల్ బెస్ట్ యాక్టర్అవార్డు అందుకుంది. ఈ సినిమాతో సూపర్ స్టార్ స్టేటస్ ను గెయిన్ చేశారు. నటిగా వైవిధ్యానికి పెద్ద పీట వేసే ప్రియాంక తన ప్రతిభను హాలీవుడ్ లోకూడా చాటుకున్నారు. పిటుబుల్ చేసిన ఒక ఆల్బమ్ లో నటించి హాలీవుడ్ ఆడియన్స్ కు దగ్గరైయ్యారు. ఆర్టిస్ట్ గా తన సేవలకు ప్రభుత్వం తాజాగా పద్మ శ్రీ పురస్కారం ప్రకటించింది.

**ఎస్ఎస్ రాజమౌళి...** ఎంతో మంది దర్శకులు ఉన్నా.. వారిలో రాజమౌళి వేరు అంటూ తన మొదటి చిత్రం నుంచి టాలీవుడ్ లో సగర్వంగా చాటుకున్నాడు. టీవి సీరియల్స్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ప్రారంభించి.. స్టూడెంట్ నెంబర్ వన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రాజమౌళి.. యువ హీరోల్ని చాల మందిని సూపర్ స్టార్స్ చేశారు. ఎన్టీఆర్ కు సింహాద్రి, ప్రభాస్ కు చత్రపతి, రాంచరణ్ కు మగధీర, ఈగ చిత్రంతో సాంకేతికంగా తన ప్రతిభ.. బాహుబలి చిత్రంతో తెలుగు సినిమా ఖ్యాతని అంతర్జాతీ యంగా చాటిన దర్శక దిగ్గజం. రాజమౌళి కి పద్మ శ్రీ పురస్కారాన్ని కేంద్రం ఇచ్చింది. బాహుబలి2 చేస్సతున్న సమయంలోనే ఈ అవార్డు వచ్చింది.

**ఉదిత్ నారాయణ...** ఇక సింగర్స్‌లో ఈ సారి ఉదిత్ నారాయణ్ కు మరోసారి పౌర పురస్కారం వరించింది. జన్మతహా నేపాలి అయిన ఉదిత్ నారాయణ్ తన తీయటి స్వరంతో కింగ్ ఆఫ్ బాలీవుడ్ అనిపించుకున్నారు. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ్ మలయాళ, బెంగాలీ భాషల్లో పాటలు పాడారు. 1988 లో రిలీజ్ అయిన ఖయమత్ సే ఖయమత్ తక్ చిత్రంలోని పాటలు ఉదిత్ కు మంచి పేరు తెచ్చాయి. ఇప్పటికే నాలుగు జాతీయ అవార్డులు.. 5 ఫిల్మ్ ఫేర్ అవార్డులు అందుకున్న ఉదిత్ నారాయణ 2004 లో పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత ఆయనకు పద్మ భూషణ్ కూడా వచ్చింది.

**రెండుసార్లు కూడా దక్కించుకున్నారు...** మెగాస్టార్ చిరంజీవికి గతంలో పద్మభూషణ్ అవార్డు వస్తే ఇప్పుడు పద్మవిభూషణ్ అవార్డు దక్కింది. అలాగే మరికొంత మంది ప్రముఖులను ఒక్కటి కన్నా ఎక్కువ పద్మ అవార్డులు వరించాయి.

చిరంజీవి: పద్మభూషణ్ అవార్డు-2006లో.. పద్మవిభూషణ్ అవార్డు 2024లో..

అక్కినేని నాగేశ్వరరావు: పద్మవిభూషణ్ (2011), పద్మ భూషణ్ (1988), పద్మశ్రీ (1968)

రజినీకాంత్: పద్మవిభూషణ్ (2016), పద్మ భూషణ్ (2000)

అమితాబచ్చన్: పద్మవిభూషణ్ (2015), పద్మ భూషణ్ (2001), పద్మశ్రీ (1984),

కమల హాసన్: పద్మ భూషణ్ (2014), పద్మశ్రీ (1990)

ఎంఎస్ ధోనీ: పద్మ భూషణ్ (2018), పద్మశ్రీ (2009)

రాహుల్ ద్రవిడ్: పద్మశ్రీ (2004) పద్మ భూషణ్ (2013)

ఇళయరాజా: పద్మవిభూషణ్ (2018), పద్మ భూషణ్ (2010)

ఆమీర్ ఖాన్: పద్మశ్రీ (2003) పద్మ భూషణ్ (2010)

ఏఆర్ రెహమాన్: పద్మ భూషణ్ (2010), పద్మశ్రీ (2000)

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం: పద్మవిభూషణ్ (2021 మరణానంతరం), పద్మ భూషణ్ (2011), పద్మశ్రీ (2001).

## సుహాస్ మంచి ట్యాలెంటెడ్ ఆర్టిస్ట్- అడవిశేష్



సుహాస్ హీరోగా నటిస్తున్న సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహా యన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకురానుంది. హైదరాబాద్ లో హీరో అడివి శేష్ అతిథిగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో అడివి శేష్ మాట్లాడుతూ ఈ స్టేజీ మీద ఉన్న ప్రతి ఒక్కరూ డ్రీమర్స్. ఒక కలగని దాన్ని సాధించుకున్న వాళ్లు. ఆ సంతోషం వాళ్లలో కనిపిస్తోంది. సుహాస్ నాకు ఛాయ్ బిస్కట్‌లో వీడియోలు చేస్తున్నప్పటి నుంచి తెలుసు. తను గొప్ప స్థాయికి వెళ్తాడని చెప్పగలను. ఇలాంటి టాలెంటెడ్ ఆర్టిస్టులో చాలా అరుదుగా ఉంటారు. సుహాస్ నెక్ట్ ఏ స్థాయికి వెళ్తాడో ఊహించలేను. ఏదో ఒక రోజు తను నా ఈవెంట్‌కు గెస్ట్‌గా రావాలి. సుహాస్ అంటే నాకు చాలా ఇష్టం. ఈ మూవీ ట్రైలర్‌ను పది సార్లు చూశా. అంత బాగా నచ్చింది. శరణ్య గారు, శివానీ , సుహాస్ పోటీపడి నటించారు. ఎవరూ తక్కువ కాదు అనిపించింది. గీతా ఆర్ట్స్ సంస్థలో నేను సినిమా చేయాలనుకుంటున్నా. త్వరలోనే ఆ అవకాశం వస్తుందని ఆశిస్తున్నా. డైరెక్టర్ దుశ్యంత్, నిర్మాత ధీరజ్, బన్నీవాస్‌గారు, ఎస్ కేఎన్..ఇలా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఫిబ్రవరి 2న మనమంతా అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా బ్యాండ్ మోగించాలి. అన్నారు.

## ఎడారిలో మొదలయ్యే ది గోట్ లైఫ్ బిగినింగ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న సినిమా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఏప్రిల్ 10న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు అన్ని భాషల్లో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ రిలీజ్ చేసిన ఫస్ట్ పోస్టర్, రన్వీర్ సింగ్ రిలీజ్ చేసిన సెకండ్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా నుంచి ది బిగినింగ్ పోస్టర్ ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. మూవీ టీమ్ కు దుల్కర్ సల్మాన్ తన బెస్ట్ విశెస్ అందించారు. గత రెండు పోస్టర్స్ చూస్తే ఈ బిగినింగ్ పోస్టర్ భిన్నంగా ఉంది. ఇందులో తన సుదీర్ఘ ప్రయాణానికి ముందు సంతోషంగా ఉన్న నజీబ్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపిస్తున్నారు.



## ఆడియన్స్ ఎట్రాక్ట్ అవ్వాలంటే కమర్షియల్ ఎలిమెంట్స్ తప్పవు

చెప్పాలని ఉంది, అలాంటి సిత్రాలు, శాకుంతలం వంటి సినిమాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు యష్ పూరి. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ హ్యాపీ ఎండింగ్. ఈ చిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి యోగేష్ కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రమోషన్స్ భాగంగా ఆయన ఈ చిత్ర విశేషాలను పంచుకున్నారు.

పురాణాల్లోని శాపాలు అనే కాన్సెప్ట్ తీసుకుని మా డైరెక్టర్ కౌశిక్ హ్యాపీ ఎండింగ్ కథను డెవలప్ చేశారు. పురణాల్లో మనం చదివిన శాపాలు ప్రస్తుతం ట్రెండీగా ఉన్న కుర్రాడికి వస్తే అతని జీవితంలో ఎలాంటి మార్పులు జరుగుతాయి. ఆ శాప విముక్తి ఎలా మారుతుంది అన్నది కథాంశం. ఆ శాపాన్ని ఎదుర్కొనే ప్రయత్నంలో ఆ కుర్రాడు పడే కష్టాలు ఎంటర్‌టైనింగ్‌గా తెరకెక్కించాం. సినిమాలో ఒక్క నిమిషం కూడా సందేశం ఇచ్చినట్లు ఉండదు. అంతా ఫన్, ఎంటర్‌టైన్‌తో సాగుతుంది. నా క్యారెక్టర్ శాపంతో ఇబ్బందులు పడినా..ప్రేక్షకులు మాత్రం నవ్వుకుంటారు. ఈ సినిమాలో ఝాన్సీ, అజయ్ ఘోష్ క్యారెక్టర్స్ కూడా చాలా కొత్తగా కనిపిస్తాయి. అలాగే ఎడిటింగ్, మ్యూజిక్, డీవోపీ వర్క్..ఇలా ప్రతి ఒక్క డిపార్ట్‌మెంట్ ప్రతిభ హ్యాపీ ఎండింగ్ సినిమాలో చూస్తారు. సినిమా చివరి 15 నిమిషాలు మిస్ కావొద్దు. చాలా మంది తమ ప్రమోషన్స్‌లో బిగినింగ్ మిస్ అవ్వొద్దు, క్లైమాక్స్ మిస్ అవ్వొద్దు అంటారు. కానీ ఈ సినిమాలో నిజంగానే బిగినింగ్, ఇంటర్వెల్ ఎంత ముఖ్యమో క్లైమాక్స్ కూడా అంతే ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. చివరి 15 నిమిషాలు ఒక ఎమోషనల్, సైకలాజికల్ డ్రైవ్ ఉంటుంది. దాన్ని బ్యూటిఫుల్‌గా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు మా డైరెక్టర్. అది ప్రేక్షకులకు కూడా కొత్త అనుభూతిని ఇస్తుంది. నేను ట్రైలర్ రిలీజ్ రోజే చెప్పాను మా సినిమా తప్పకుండా హిట్ అవుతుందని. టీమ్ అంతా అదే నమ్మకంతో ఉన్నాం. మూడు వేల ఏళ్ల కిందటి కాన్సెప్ట్ తీసుకుని ఇప్పటి జెనరేషన్ ఆడియెన్స్‌కు నచ్చేలా ఓల్డ్ అండ్ న్యూ బ్లెండ్ చేసి రూపొందించిన సినిమా హ్యాపీ ఎండింగ్.



## రొమాంటిక్ కామెడీతో మిస్ పర్ఫెక్ట్



బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్. ఈ వెబ్ సిరీస్‌లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా ఈ సిరీస్ హైలైట్స్ వివరించారు హీరో అభిజీత్. మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్‌లో నేను రోహిత్ అనే క్యారెక్టర్ లో నటిస్తున్నాను. చాలా లేజీ పర్సన్‌గా కనిపిస్తా. జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బు కోసం ఉద్యోగం చేస్తుంటాడుగానీ అదీ సీరియస్‌గా తీసుకోడు. రోహిత్ కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయడం. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలామందిని చూశాను. నా ఫ్రెండ్స్ కూడా అలాంటి వాళ్లు ఉన్నారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక...బయటకు వచ్చి బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఆ సంఘర్షణలో ఉండిపోతారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకుంటే అది 30-35 ఇయర్స్ లోనే చేయాలి. 40 దాటిన తర్వాత మీరు రిస్క్ చేయాలన్నా చేయలేరు. అప్పుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయి. నా రియల్ లైఫ్‌లో రోహిత్‌తో కొంత పోల్చుకుంటాగానీ యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్ గానే ఉన్నా. మా అమ్మ పెళ్లి చేసుకోమని పోరు పెడుతుంటుంది. లైఫ్ లో చాలా సెలెక్టివ్ గా ఉంటా. అంది కూడా నాకు కొద్దిగా మైనస్ అవుతోంది. ఇంత సెలెక్టివ్ గా ఉండటం అవసరం లేదేమో. ఈ మధ్య పెళ్లి గోల, మోడరన్ లవ్ అనే సిరీస్ లు చేశాను. ఆ తర్వాత నటించిన వెబ్ సిరీస్ ఇదే. మిస్ పర్ఫెక్ట్ అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్.

## తండ్రిగా లక్షని చూసి గర్వపడుతున్నా

వలయం, గ్యాంగ్‌స్టర్ గంగరాజు వంటి హిట్ సినిమాల తరువాత ధీర అనే సినిమాతో లక్ష్ చదలవాడ మరోసారి మాస్ ప్రేక్షకుల్ని మెప్పించేందుకు సిద్ధమయ్యారు. ఈ మూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్ మీద పద్మావతి చదలవాడ నిర్మించారు. విక్రాంత్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ ప్రాజెక్ట్ మీద అందరిలోనూ అంచనాలు ఏర్పడ్డాయి. ఫిబ్రవరి 2న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్లో దిల్ రాజు, గోపీచంద్ మలినేని, త్రినాథరావు నక్కిన సినిమా బిగ్ టికెట్ను లాంచ్ చేశారు. అనంతరం ఈవెంట్లో దిల్ రాజు మాట్లాడుతూ.. 25 ఏళ్ల నుంచి చదలవాడ బ్రదర్స్ని చూస్తూనే ఉన్నాం. అనురాధ ప్రొడక్షన్స్ ఎన్నో అద్భుతమైన చిత్రాలు నిర్మించారు. ఆ టైంలోనే నేను డిస్ట్రిబ్యూటర్గా కెరీర్ ప్రారంభించాను. వారితో నాకు పెద్దగా పరిచయం ఉండేది కాదు. దసరా సినిమాను వాళ్లు కొన్నారని తెలిసి వారిని కలవడం జరిగింది. ఆ తరువాత మేం వ్యక్తిగతంగా ఎంతో దగ్గరయ్యాం. శ్రీనివాస్ గారు ఎంతో మంది చిన్న నిర్మాతలకు సాయం చేశారు. ఫైనాన్షియల్గా ఎంతో సపోర్ట్ చేస్తారు. ఫిలిం చాంబర్ ఎలెక్షన్స్లోనూ నేను అధ్యక్షుడిగా ఉండాలని నా కోసం ఎంతో సాయం చేశారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.